


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

మంగళవారం , 12 ఆగస్టు 2025

పేజీలు 15


## గంజాయి ఉన్న ప్రదేశాల సమాచారం సేకరించి, పట్టుకునేలా ఆదేశాలు

**అనంతపురం ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్. నాగమద్దయ్య.**



**అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** అనంతపు రం నగరంలోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్ ను నేడు ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ఆకస్మిక తనిఖీ చేశారు. నవోదయం 2.0 అమలు పరిస్థితిని, ఐ.డి. ప్రభావిత గ్రామాలను గ్రీన్ గ్రామాలుగా మార్చే చర్యలను సమీక్షించారు. ఎన్‌డీపీఎల్, గంజాయి, నేరాల పరిస్థితిని నాగమద్దయ్య పరిశీలించారు రాబోయే బార్ పాలసీ అమలు దృష్ట్యా అనంతపురం పట్టణం లోని బార్లకు సంబంధించిన కార్యాచరణ పై ప్రణాళికను పూర్తిస్థాయిలో ఎటువంటి సమస్యలు రాకూడదని సమీక్షించారు, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య. గంజాయి నేరాలకు అనుమానం ఉన్న ప్రదేశాల్లో సమాచారం సేకరించి, డ్రగ్ పెడ్లర్లను పట్టుకునేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. మద్యం షాపులు, బార్లపై నిరంతర నిఘా ఉంచి, ఎక్సైజ్ ఐ, యాప్ ద్వారా ఉల్లంఘనలను అరికట్టాలని, అలాగే గంజాయి, కర్ణాటక మద్యం ప్రవాహాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలని నాగమద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో అనంతపురము ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్.ఐ.లు జయ నరసింహా, జాకీర్ హుస్సేన్, కృష్ణా రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.




## పేరులోనే పుణ్యం!

**ఇది తహసిల్దార్ పుణ్యవతి లీలలు**

- పాపాల పుట్టలా అన్నదాతల ఘోష
- డబ్బే పరమావధిగా అడ్డమైన పనులు
- చర్యలు తీసుకోవడంలో జిల్లా అధికారుల మౌనం
- తాజాగా గోవిందం పల్లి పొలంలో ఓ భో మోసం వెలుగులోకి
- దర్యాప్తు, నిఘా ఉన్నతాధికారులు నిశిత పరిశీలన చేయాలంటున్న రైతన్నలు

పేరు బలమో చదివిన విద్య అనుగ్రహమో తెలియదు కానీ పేరులో ఉన్న పుణ్యం మాత్రం ఆ అధికారిణి విధి నిర్వహణలో మాత్రం కనిపించదట. డబ్బే పరమావధిగా ఆ అధికారిణి చేసే అడ్డమైన పాపాల పుట్టలా అన్నదాతల ఘోష తగులుతోందట.

మిగతా 2లో

శింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్




## శభాష్ వెంకటేశ్వర్లు సిఐ

**అనంతపురంలో ముగ్గురు బాలికల మిస్సింగ్ ..**

**ఫిర్యాదు స్వీకరించిన రెండు గంటల లోపు బాలికలను ట్రేస్ చేసి తల్లిదండ్రులకు అప్పజెప్పిన వన్టౌన్ సీఐ వెంకటేశ్వర్లు.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంత పురం నగరంలోని ఓ ప్రైవేటు స్కూల్లో విద్యను అభ్యసిస్తున్న ముగ్గురు బాలికలు ఇంటి వద్ద నుంచి స్కూల్ కి బయలుదేరి వచ్చారు అయితే స్కూల్ నుంచి మీ పిల్లలు ఈరోజు స్కూలుకు రాలేదని ఫోన్ రావడంతో కంగారుపడిన తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు ఫిర్యాదును స్వీకరించిన వన్టౌను సీఐ వెంకటేశ్వర్లు, సిసి పుటేజీ ఆధారంగా, బృందాలుగా ఏర్పడి, పిల్లలను, నగరంలోని ఓ గుడి వద్ద ఉన్నట్లు గ్రహించారు వెంటనే తల్లిదండ్రులకు అప్పచెప్పారు ఫిర్యాదు ఇచ్చిన రెండు గంటల లోపే పిల్లలను అప్పగించడం పై తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ సిఐ వెంకటేశ్వర్లును అభినందించారు.

## తల్లిపాలతోనే చిన్నారులకు ఆరోగ్యం

### ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు

అనంతపురం, మేజర్ న్యూస్ : తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు స్పష్టం చేశారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గైనిక్ విభాగం పరిధిలో ఉన్న గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారాన్ని వారి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పౌష్టిక ఆహారాన్ని తప్పక తీసుకోవాలని సూచనలు చేశారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల తల్లితోపాటు బిడ్డకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని స్పష్టం చేశారు. పౌష్టిక ఆహార లోపం కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని వాటిని అధిగమించేందుకు ప్రతి ఒక్కరు పౌష్టిక ఆహారాన్ని తప్పకుండా తీసుకోవాలని సూచించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లిపాలను అందించడం ద్వారా బిడ్డకు 100% ఆరోగ్యాన్ని సమకూర్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. తల్లిపాలతోనే ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని సూచనలు చేశారు. ఇన్నర్ వీల్ క్లబ్ ద్వారా పెద్ద ఎత్తున సామాజిక కార్యక్రమాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో అవసరమైన వివిధ మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఇన్నర్ వీల్ క్లబ్ ప్రత్యేక కృషి చేస్తుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగం హెచ్ ఓ డి డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, అలంబన జనార్ధన్, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు జయంతి, సభ్యులు ప్రతిమ, పద్మ, కవిత, శ్వేత ఆహార నిపుణులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారి చేతుల మీదుగా 200 మంది గర్భిణీలు బాలింతలకు పౌష్టిక ఆహారాన్ని అందజేశారు.



## దేశభక్తిని చాటేలా హర్ ఘర్ తిరంగా...

### ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ




అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : సమాజంలోని ప్రతి పౌరుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశభక్తిని చాటి చెప్పేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. సోమవారం ఉదయం అనంత పురం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లోభాగంగా నిర్వహిం చిన మోటార్ బైక్ ప్రదర్శన ర్యాలీని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక రోడ్లు, భవనాల శాఖ (ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్) విశ్రాంతి అతిథి గృహం నుండి మోటార్ బైక్ ర్యాలీ బయలుదేరి సప్తగిరి సర్కిల్ మీదుగా టవర్ క్లాక్ వరకు కొనసాగింది. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగ సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ఉద్యోగులు తదితరులు ర్యాలీలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అలాగే ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్ కూడా ఎంతో ఉత్సాహంగా మోటర్ బైక్లను నడుపు తూ ఆహుతులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆగస్టు 2 నుండి 15 వరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్న ట్లు తెలిపారు. మనఅనంతపురం జిల్లాలో కూడా తిరంగా యాత్ర, తిరంగా సెల్ఫీలు, తదితర తిరంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఇందులో భాగంగానేడు మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా హర్ ఘర్ తిరంగా అనేది తిరంగను ఇంటింటికి చేరవేసేందుకు ప్రజలను ప్రోత్సహించడానికి అలాగే భారతదేశస్వాతంత్రోద్యమ స్ఫూర్తిని నింపడానికి గుర్తుగా ఈకార్యక్రమాన్ని రూపొందించడం జరిగింద న్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఇందులో భాగంగా ప్రజలను ఉత్తేజ పరచడం తో పాటు పాఠశాలలు, కళాశాలలో ఉన్న విద్యార్థులకు దేశభక్తి గేయాలు చిత్రలేఖనం, వ్యాస రచన పోటీలు కూడా జరుగుతున్నట్లు తెలిపారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం లోని వివిధ శాఖల ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరుగుతున్నందున ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ పిలుపు నిచ్చారు.

## పేరులోనే "పుణ్యం"!!

›› మొదటి పేజీ తరువాయి

గతంలోనే "మేజర్ న్యూస్" బుక్కరాయ సముద్రం తహసిల్దార్‌గా పుణ్యవతి ఉన్న సమయంలో చేసిన అవినీతి అక్రమాలను పలు కథనాల రూపంలో వెలుగులోకి తెచ్చాము. అయితే ఈమె వ్యవహార శైలి ఉన్నతాధికారులకు తెలిసిన చర్యలకు వెనుకడుగు వేయడంతో తప్పు మీద తప్పులు చేసి మరి ఇక్కడి నుండి ఎంచక్కా మరో ప్రాంతానికి బదిలీ చేసుకుంది. అయితే ఆమె బదిలీపై మరో ప్రాంతానికి వెళ్ళినప్పటికీ ఆమె చేసిన అక్రమాలు మాత్రం ఒక్కొక్కటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి.

**తాజాగా గోవిందం పల్లి పొలంలో ఓ భో " మోసం వెలుగులోకి**

బుక్కరాయసముద్రం రెవెన్యూ మండలంలోని దండువారి పల్లి పొలం సర్వే నంబర్ 99 (22) ఇది ప్రభుత్వ భూమి అని తెలిసినా ఎటువంటి అసైన్మెంట్ చేయలేదని రెవెన్యూ రికార్డు చెబుతున్న అవేమీ మాకు అవసరం లేదు అన్నట్లుగా డబ్బే పరమావధిగా విధులు నిర్వహించింది. ఆన్లైన్లో నమోదు చేసిన తనను ఎవరు ఏమి చేయలేరు అని భావించిందో ఏమో తెలియదు కానీ బరితెగించి మరీ ఆ భూమిని ఇతరుల పేరు మీద ఆన్లైన్ నమోదు చేసింది. చేయకూడని ఈ ఆన్లైన్ నమోదులోనూ రూ,లక్షల్లో ముడుపులు తీసుకున్నదని తెలిసింది.

**ఇదే కాదు... గోవిందం పల్లి గ్రామ పొలంలో ముక్కు మొహం తెలియని వారి పేరు మీద ఆన్లైన్**




... అదే మండలంలోని గోవిందం పల్లి గ్రామ పొలంలో కుల్లాయమ్మ పేరు మీద ఉన్న 60 సెంట్ల భూమిని ఎవరోపేరు మీద ఆన్లైన్ మార్చిన ఘనత కూడా పుణ్యమంటే తెలియని అక్రమాల పాపాల పుట్టయినా పుణ్యవతి కే సాధ్యమైంది. నిజమైన ఆ భూమికి సంబంధించిన ఆ వృద్ధ మహిళ కార్యాలయం చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతూ కన్నీళ్లతో అధికారులను విన్నవించుకున్నా కనికరం చూపలేదు. ఇలా చెప్పుకుంటూ పోతే తహసిల్దార్ పుణ్యవతి అక్రమాలు చాలానే ఉన్నాయి.

## జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తాం

### ప్రస్తుత బికెఎస్ తహసిల్దార్ శ్రీధర్ మూర్తి

ఎవరైనా రైతులు అన్నదాతలు పక్క ఆధారాలతో మరోసారి తమను సంప్రదిస్తే , జిల్లా అధికారుల ఆదేశాల మేరకు విచారణ చేసి నివేదికను సమర్పిస్తామని, తప్పు చేస్తే ఎవరైనా తప్పించుకునే వీలు లేదని , అది తానైనా ఏ రెవెన్యూ అధికారి అయిన చట్టం ముందు శిక్షార్హులే అని తహసిల్దార్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

### ఉన్నతాధికారుల మద్దతుతోనే అక్రమాల వేషాలు

**జిల్లా వైయస్ఆర్‌సీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి వరికూటి కాటమయ్య ..**



బుక్కరాయసముద్రం తహసిల్దారుగా పుణ్యవతి లెక్కలేనన్ని భో 'పాపాలు చేసిందని, వాటన్నింటికీ పక్కా ఆధారాలు ఉన్నప్పటికీ చర్యలు తీసుకోవాల్సిన ఉన్నత అధికారులు మౌనం వహించడం పట్ల తాము సైతం అనుమానిస్తున్నామని, పుణ్యవతి పాపాల్లో ఉన్నతాధికారులకు కూడా వాటాలు ఉన్నాయా అన్న సందేహం కలుగుతుందని, ఇప్పటికైనా నిఘా దర్యాప్తు, జిల్లా రెవెన్యూ అధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ చూపి అవినీతి తహసిల్దార్ పుణ్యవతి పై విచారించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## పెన్నహోబిలం ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

### దేవాలయ కార్యనిర్వాహణాధికారి సాకే రమేష్ బాబు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ప్రసిద్ధ దేవాలయం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులుగా నియామకాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈవో సాకే రమేష్ బాబు తెలిపారు. ప్రభుత్వ విడుదల చేసిన ప్రకటనకు సంబంధించి వివరాలను సోమవారం ఈవో సాకే రమేష్ బాబు వెల్లడించారు. 2025 ఆగస్టు ఏడవ తేదీ ధర్మకర్తల మండలి సభ్యుల నియామకానికి సంబంధించి ప్రకటన ప్రభుత్వం విడుదల చేసినట్లు గుర్తు చేశారు. ధర్మకర్తల మండలి సభ్యులుగా అవకాశం కోరుకునే వారు ప్రకటన వెలువడిన 20రోజులలోపు తమ దరఖాస్తులను పెన్నహోబిలం దేవస్థానం కార్యాలయానికి సమర్పించాలన్నారు. దరఖాస్తుతో పాటు కుల ధ్రువీకరణ, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలు రిజిస్టర్ పోస్ట్, లేదా సంబంధిత కార్యాలయానికి చేర్చాలని చెప్పారు. మిగతా వివరాలకు పనివేళల్లో కార్యాలయాన్ని అడిగి తెలుసుకోవాలన్నారు.

## ఈ పంట నమోదు వేగవంతం చేయాలి

### ఏడిఏ సత్యానారాయణ



వజ్రకరూర్, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్లో భాగంగా సాగుచేసిన పలు రకాల పంటల వివరాలను ఈ పంటలో నమోదు చేసేందుకు రైతు సేవా కేంద్రం సిబ్బంది ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా వేగవంతమైన చర్యలు చేపట్టాలని ఏడిఏ సత్యనారాయణ సూచించారు. సోమవారం మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో రైతు సేవా కేంద్రం సిబ్బందితో ఏడీఏ సమీక్ష సమావేశం నిర్వహించారు. సిబ్బంది పూర్తి సామర్థ్యంతో విధులు నిర్వర్తించాలని గుర్తు చేశారు. ప్రస్తుత సీజన్లో పంటలు సాగుచేసిన పొలాలతో పాటు, సాగు చేయని పొలాల వివరాలను నమోదు చేయాలన్నారు. రైతులకు అందుబాటులో ఉండి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న వ్యవసాయ పథకాల పట్ల వారికి అవగాహన కల్పించాలని గుర్తు చేశారు. యాజమాన్య పద్ధతులు పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి రైతులకు వివరించాలని చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ, డ్రోన్ పథకం ఆవశ్యకత పట్ల రైతుల్లో విస్తృత అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మధుకర్, వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోత్స్న, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## సెక్టోరియల్ పోస్టులను అర్హులతోనే భర్తీ చేయాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో సెక్టోరియల్ పోస్టులను అర్హులతోనే భర్తీ చేయాలని సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ మలోలకు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు యల్లన్న వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యల్లన్న మాట్లాడుతూ సమగ్ర శిక్ష సెక్టోరియల్ పోస్టులలో లైంగిక వేధింపులు, అవినీతి ఆరోపణలు, ఐదేళ్ల పైగా డిప్యూటేషన్ లో ఉన్న వారిని, అర్హత నిబంధనలకు విరుద్ధంగా ఎంపిక చేశారని, పూర్తి విచారణ జరిపించి అనర్హులను తొలగించి అర్హులతోనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

# వేపచెర్లలో పేలుడు పదార్థాల కలకలం

### గతంలో మావోయిస్టులు పూడ్చిపెట్టినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు.

### అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గం

**ఆత్మకూరు సమీపంలోని వేపచెర్లలో మావోయిస్టులు గతంలో దాచిపెట్టిన డంపు స్వాధీనం, లోతుగా విచారణ చేస్తున్న ఆత్మకూరు పోలీసులు.**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ పరిధిలో ఉన్న ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో వేపచెర్ల గ్రామంలో గతంలో మావోయిస్టులు డంపును పూడ్చిపెట్టగా ఈరోజు బయటపడటంతో ఆత్మకూరు పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నారు. పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నామని పేలుడు పదార్థాలు ఎవరు పెట్టారు అనే విషయంపై పూర్తి క్లారిటీ లేదని రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు వివరణ ఇచ్చారు.

## అన్ని దానాలకన్న అన్నదానం మహా గొప్ప కార్యక్రమం



పుట్లూరు, మేజర్ న్యూస్ : పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 95వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి,దాతలు ఓబులేసు, సుబ్బయ్య,హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హర్ ఘర్ తిరంగా

**పామిడి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పామిడిలో సోమవారం హర్ ఘర్ తిరంగాను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ సీ సీ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులు 600 మీటర్ల జాతీయ పతా కాన్ని పట్టణ పురవీధుల గుండా నినాదాలు చేస్తూ ఊరేగింపు నిర్వహించారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో అధికారులు, గ్రామ సచివాలయాల ఉద్యోగులు, ప్రజలు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తేజోత్న్న, డిప్యూటీ ఎంపీడీఓ అశ్వర్థమ నాయుడు, ఎన్డీయే కూటమి నాయకులు శ్రీనివాస రెడ్డి, అంకాల్ రెడ్డి, అంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## భోగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

### విమాన గోపురం నిర్మాణంకు పూజలు



**పామిడి, మేజర్ న్యూస్:** పట్టణంలో వెలసిన భోగేశ్వరస్వామి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ఏకవార రుద్రాభిషేకాలు, పంచామృతాభిషేకాలు, అర్చనలు విశేష పూజలు చేపట్టారు. అనంతరం గర్భాలయం పై విమాన గోపురం నిర్మాణంకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదానంతరం మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు.

## పాఠశాలలకు వెళ్లాలంటే ముక్కు మూయాల్సిందే.




పెద్దవడుగూరు మేజర్ న్యూస్: మండలంలోని లక్ష్మంపల్లి, పెద్దవడుగూరు, చిత్రచేడు, క్రిష్టిపాడు తదితర గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొంది. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో వర్షం నీరు సైడ్ కాలువలు లేక మురుగునీరు కాలువల్లో వెళ్లకుండా రోడ్లపైనే పారుతుంది. దీంతో వాహనదారులు, కాలినడకన వెళ్లే వృద్ధులు, మహిళలు నరకం అనుభవిస్తున్నారు. లక్ష్మంపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెయిన్ గేటు వద్ద మురుగునీరు నిలిచి ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. అయినా విద్యార్థులు పాఠశాలకు మురుగినీటి లోనే వెళ్తున్నారు. మరికొందరు విద్యార్థులు, ఉపాధ్యాయులు మురుగు నీరిలో వెళ్లకుండా దొడ్డిదారిన వెళ్తున్నారు. గ్రామంలోని సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి గ్రామాల్లో నెలకొన్న అపరిశుభ్రత తొలగించి ప్రజలను కాపడాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో పిజిఆర్ఎస్ కార్యక్రమం



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో సోమవారం ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పిజిఆర్ఎస్ (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసల్ సిస్టమ్) కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి జీ వసంత బాబు, డివిజనల్ స్థాయి అధికారులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొనడమైనది. ఈ కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ డివిజనల్ అధికారి వారు ప్రజా సమస్యలను త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా డివిజన్ స్థాయి అధికారులకు మరియు మండల స్థాయి అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగినది.

## అకాల వర్షాలకు శిథిలావస్థకు చేరుకున్న అంగన్వాడి భవనం

### ఆరుబయటే మండుటెండలో చిన్నారులకు విద్యాబుద్ధులు చెబుతున్న అంగన్వాడిలు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలోని కంబదూరు మండలంలోని రాంపురం గ్రామంలో అంగన్వాడీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు అంగన్వాడి భవనం మిద్దె పైపెచ్చులు ఊడి కింద పడుతుండడంతో అంగన్వాడీ సిబ్బంది ఆరు బయటే చిన్నారులకు విద్యాబుద్ధులు చెబుతున్నారు. కటిక నేల పైన మండుటెండలో కూర్చొన్న చిన్నారులను చూసి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎండలో చిన్నారులు కూర్చోవడంతో అంగన్వాడి సెంటర్ కు పిల్లలను పంపించేందుకు పిల్లల తల్లిదండ్రులు జంకుతున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది నూతన అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలని అధికారులను కోరుతున్నారు.

## యలగల వంక గ్రామంలో నేలకూలిన రాతిమిద్దె



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో మూడు రోజులుగా వర్షం కురవడంతో మండల పరిధిలోని యలగల వంక గ్రామానికి చెందిన వేద మూర్తి భార్య చిక్కమ్మకు చెందిన రాతిమిద్దె ఆదివారం తెల్లవారుజామున వర్షానికి నేల కూలింది. అదృష్టవశాత్తు రాళ్ల శబ్దం రావటంతో దంపతులు వారి పిల్లలు బయటికి రావడంతో ప్రమాదము తప్పింది, రాతి ఇల్లు కోల్పోవడంతో ఆర్థికంగా నష్టపోయామని అధికారులు సహాయం చేయాలని దంపతులు అధికారులకు విన్నవించుకున్నారు.

## ఎన్ సి సి బి సర్టిఫికెట్ పరీక్షలో వంద శాతం ఉత్తీర్ణత

### డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి ఆదినారాయణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు 6ఆంధ్ర బెటాలియన్ ఎన్ సి సి ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ సి సి బి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఆదినారాయణ, ఎన్ సి సి అధికారి బి ప్రశాంత్ సోమవారం తెలిపారు. కళాశాలకు చెందిన 13మంది క్యాడెట్లు ఎన్ సి సి బి సర్టిఫికెట్ పరీక్షకు హాజరై వంద శాతం ఉత్తీర్ణత సాధించడం ఇదే మొదటి సారి అని ప్రిన్సిపల్ వెల్లడించారు. బి సర్టిఫికెట్ సాధించిన క్యాడెట్లకు సైన్యంలోనూ, ఎయిర్ ఫోర్స్ ఎంపికలోను ప్రాధాన్యత ఉంటుందని గుర్తు చేశారు. ఎన్ సి సి బి సర్టిఫికెట్ పొందిన క్యాడెట్లను ప్రిన్సిపల్ డాక్టర్ డి. ఆదినారాయణ, ఎన్ సి సి అధికారి బి ప్రశాంత్ అధ్యాపకులతో కలిసి అభినందించి ప్రోత్సహించారు.

## రాహుల్ గాంధి అరెస్ట్ పిరికిపంద చర్య



రాయదుర్గం, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధిని అరెస్ట్ చేయడం కేంద్ర ప్రభుత్వ పిరికి పంద చర్య అని కాంగ్రెస్ పార్టీ రాయదుర్గం నియోజకవర్గ ఇంచార్జి గౌని ప్రతాప్ రెడ్డి అన్నారు. స్థానిక తన స్వగృహంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓట్లు చోరీ చేసి మోడి ప్రధాని అయ్యాడని తమ నాయకుడు సాక్షాధారాలతో వివరించడానికి ఎలెక్షన్ కమీషన్ కార్యాలయానికి శాంతియుతంగా ర్యాలీతో వెళుతుంటే అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. రాహుల్ గాంధీని పోలీసుల చేత అడ్డగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. వాస్తవాలు వివరించడానికి వెళుతున్న రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడమంటే కేంద్రప్రభుత్వం ఓట్లు చోరీ చేసిందని ఒప్పుకున్నట్లే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ జయన్న, మైనార్టీ నాయకుడు బిలాల్, నాయకులు మహబూబ్ భాష, మంజునాథ పాల్గొన్నారు.

**ANANTAPURAMU MUNICIPAL CORPORATION**
**e-PROCUREMENT - Tender Notice**

| | | |
|---|---|---|
| 1. | Tender Notice No. | 203 to 208/2025-26/ General Funds/TO |
| 2. | Scope of Work | Supply and delivery of LED street lights in various places in the town and Construction of Disposal Drain |
| 3. | Estimate Cost Ranging | **Rs. 4.50 Lakh tp 200.00 Lakhs** |
| 4. | Number of works | **5 Nos** |

**Note:** The details of tender may be seen on e-procurement market Place available @ https://tender.apeprocurement.gov.in

Commissioner
Municipal Corporation
ANANTAPURAMU.

## పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

**జిల్లా ఎస్పీ.జగదీష్.**

**జిల్లా ఎస్పీ.కార్యాలయానికి.74 పిటీషన్లు.**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** ఎస్పీ.జగదీష్ ఈరోజు స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ""ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజల నుండీ 74 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. అర్జీదారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి పరిష్కారం చూపారు. కుటుంబ కలహాలు,అత్తారింటి వేధింపులు, భూ,ఆస్థి వివాదాలు, రస్తా తగాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో లిజూమ్ కాన్ఫరెన్స్ ద్వారాలి మాట్లాడారు. ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని... వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాలు వాస్తవాలైనట్లయితే చట్ట పరిధిలో తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు పోలీసు కార్యాలయానికి పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు మహిళా విభాగం డీఎస్పీ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ జగదీష్‌కి రాఖీ కట్టిన బ్రహ్మకుమారిలు..



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ కార్యాలయానికి బ్రహ్మకుమారీలు విచ్చేశారు జిల్లా ఎస్పీ జగదీష్ కు రాఖీలు కట్టారు అనంతపురం జిల్లా వ్యాప్తంగా, ఉన్న ప్రజలకు ఎల్లవేళలా పోలీసు వారు అందుబాటులో సేవలందిస్తున్నారని ఎక్కడ ఏ కార్యక్రమం జరిగిన జిల్లా ఎస్పీ, వెంటనే స్పందిస్తారని బ్రహ్మకుమారీలు తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలు కాపాడే ప్రయత్నంలో జిల్లా ఎస్పీ గారుఎల్లవేళలా అందరికీ అందుబాటులో ఉంటూ విధులు నిర్వహిస్తూ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని బ్రహ్మకుమారిలు,హర్షం వ్యక్తం చేశారు.

## మురడి అంజన్నకు బంగారు పాదములు బహుకరణ



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని ప్రసిద్ధిగాంచిన మురడి ఆంజనేయస్వామి కి గుంతకల్ కు చెందిన జుటూరి కుటుంబం వారు స్వామివారికి బంగారు పాదములు సోమవారం బహుకరించారు.. ఈ సందర్భంగా బహుకరించిన జూటూరు కుటుంబం వారికి ఆలయ ఈవో కే. నరసింహారెడ్డి ఎంపీటీసీ తలారి గంగాధర్, సర్పంచ్ గంగన్న ఆలయ ప్రధాన అర్చకుడు రామాంజనేయులు , అర్చక సమైక్య మండలి సభ్యుడు పవన్ వారికి శాలువాతో పూలమాలలతో సత్కరించారు.

## ఉద్యోగస్తులకు రాఖీ కట్టిన బ్రహ్మకుమారి శాంతి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** సమాజంలో సోదర భావం బలపడాలంటే రాఖీ రక్షాబంధన్ తోనే సాధ్యమవుతుందని బ్రహ్మకుమారి శాంతి తెలిపారు రాఖీ పండుగను పురస్కరించుకొని సోమవారం ఆమె పలు శాఖలలో పనిచేస్తున్న ఉద్యోగులకు రాఖీ కట్టారు ఈ సందర్భంగా రాఖీ ప్రాముఖ్యతను వివరించి సిఐ రామసుబ్బయ్య ఏఎస్ఐ మధుసూదన్ రావు సిబ్బంది రెవెన్యూ పంచాయతీరాజ్ వ్యవసాయ శాఖలో పనిచేస్తున్న పురుష ఉద్యోగులకు ఆమె రాఖీ కడుతూ ప్రాముఖ్యత గురించి తెలియజేశారు.

### ప్రసాదును ఇరికించే ప్రస్తావనలపై అభిమానుల ఆగ్రహం



**ఆ నేత ఆలోచనలు వివాదాలకు కేరాఫ్. తాను చేసే తప్పులను ప్రశ్నిస్తే సొంత పార్టీ వారిపై కూడా అక్రమ కేసులు పెట్టించిన చరిత్ర. అధికారంలో ఉన్నప్పుడు గోరంత అభివృద్ధి చేసి కొండంత అవినీతి. అప్పుడప్పుడు అదే అధికారంలోనే ఉన్నప్పుడు శ్రమదానం మాటునా తెరపైకి అవే సంస్థను తీసుకొని రావడం ఆయనకు ఆనవాయితీ. అయితే అధిష్టాన పెద్దలు, అనంత ప్రజానీకం, సొంత పార్టీ వారే ఆయనపై అసంతృప్తి చెందడంతో కూటమి ప్రభుత్వ ఏర్పాటులో నియోజకవర్గ టికెట్ చేజార్చుకున్నాడు.**

# అర్బన్‌లో రాజ 'క్రీ'య వివాదాలు!

**మళ్లీ తెరపైకి రానున్న 99యేళ్ల భో "గలీజుల వ్యవహారాలు**

**కూటమి అధిష్టానం దృష్టికి మాజీ ఎమ్మెల్యే అక్రమాలు?**

**అవే లక్ష్యం ఉద్దేశం ఎటువైపుకో**

**అన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్న అనంత ప్రజానీకం**

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ చేపట్టిన సర్వేల్లోనూ అభ్యర్థిగా ఆయన బలహీనంగా ఉన్నాడనీ పక్కాగా తెలియడంతోనే టికెట్ ఇవ్వలేకపోయామని, ఆయన స్థానంలో కొత్త అభ్యర్థిని నిలబెడితే గెలిచే అవకాశం పుష్కలంగా ఉందని భావించిన అధిష్టానం అనుకున్న పనే చేసింది, ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. అయితే టికెట్టు రాలేదన్న అక్కసుతో ఆ నేత ఆలోచనలు వివాదాలకు కేరాఫ్. ఆయన చేసే తప్పులను ప్రశ్నిస్తే సొంత పార్టీ వారిపై కూడా అక్రమ కేసులు పెట్టించిన చరిత్ర. అయితే టికెట్టు రాలేదన్న అక్కసుతో వైకుంఠ దళం ఏకంగా చంద్రబాబు, నారా లోకేష్ దిష్టిబొమ్మలను దగ్ధం చేసి , ఏకంగా జిల్లా పార్టీ కార్యాలయాన్ని అగ్నికి ఆహుతి ఇచ్చారు. ఇదంతా జరిగిపోయిన సంగతి.

**మళ్లీ అవే వివాదాలే :** వైకుంఠం మున్సిపల్ చైర్మన్‌గా ఉన్న సమయంలో అత్యంత విలువైన మున్సిపల్ స్థలాలు 99 ఏళ్ల లీజుల పేరుతో కొన్ని, సంరక్షణ మరిచి మరికొన్ని కనుమరుగయ్యాయన్న బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. వీటికి తోడు అధికారంలో ఉన్నప్పుడు శ్రమదానం పేరుతో చేపట్టిన ఆ అభివృద్ధి అధికారంలో లేనప్పుడు ఎందుకు గుర్తుకు రాదని అనంత ప్రజానీకం ప్రశ్నించిన ఆయనలో చలనం అంతంత మాత్రమే అన్న విమర్శలు ఉన్నాయి. ఇది సరిపోదని అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఏం జరిగినా అన్నింటికీ అభం శుభం తెలియని ఎమ్మెల్యే నే కారణం అన్నట్లుగా కొందరి చేత చిత్రీకరిస్తూ ఉండడం, ప్రస్తావింపజేయడాన్ని ఎమ్మెల్యే అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వానికి నష్టం చేకూర్చేలా వైకుంఠ వ్యవహార శైలి తయారైందని, ఇలాగే అనంత అభివృద్ధికి ఆటంకాలు సృష్టిస్తే మాత్రం చూస్తూ ఊరుకోమని, ఆయన మున్సిపల్ చైర్మన్ గా, ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో జరిగిన అక్రమాలు, అవినీతిని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పార్టీపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకునేలా పట్టు బిగిస్తామని భీష్మించుకొని కూర్చున్నట్లు కనిపిస్తోంది.

అదే జరిగితే మళ్లీ తెరపైకి 99 ఏళ్ల భో " గలీజుల వ్యవహారాలు రావడం ఖాయమని, వాటిలో ఎవరెవరికి వాటాలు ఉన్నాయో ( ప్రతిపక్ష పార్టీ, కమ్యూనిస్టులకు ) అవన్నీ కూడా ప్రభుత్వ జోక్యంతో లోతుగా విచారించి స్వాధీనానికి కసరత్తు ఖాయమన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. సరికొత్త వివాదాలను రాజేస్తున్న అవే సంస్థ న్యాయపోరాట పిలుపు అధికారంలో కూటమి ప్రభుత్వం ఉన్న సమయంలో అదే పార్టీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే అవే సంస్థను అడ్డం పెట్టి అనంతలో జరుగుతున్న అన్యాయాలపై భూకబ్జాలపై అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తాం అంటూ ఓ తేదీని ఖరారు చేసి మేధావులు, విద్యార్థులు, బాధిత ప్రజలు, పాత్రికేయులు, చైతన్య శీలురంతా హాజరుకావాలని పిలుపునివ్వడంపై అధికార పార్టీలో సరికొత్త చర్చ, దుమారం రేగుతోంది. మరి అఖిలపక్ష సమావేశంలో ఎవరెవరు ఏ విధంగా తమ మాటలకు పదును పెడతారు, ఆ మాటల్లో మరీ ముఖ్యంగా ఎవరి పేరు ప్రస్తావన లోకి వస్తుంది అన్నదానిపైనే సర్వత్రా ఆసక్తి నెలకొంది.



### ప్రమాదం జరిగితే గాని

# పట్టించుకోరా?

## నిజవల్లి రోడ్డుకు ఇరువేపులా పెరిగిన కంపచెట్లు

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రం నుండి నిజవలికి వెళ్లే రహదారిలో బండమీదపల్లి నిజవల్లి మార్గ మధ్యలో రోడ్డుకిరువైపులా కంపచెట్లు దట్టంగా పెరిగాయి. ముఖ్యంగా రోడ్డు మలుపులు ఎక్కువగా ఉన్నందున చెట్లు ఏపుగ్గా పెరగడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనబడకుండా ప్రమాదంజరిగే అవకాశం ఉంది. ప్రమాదం జరిగేదాకా సంబంధిత అధికారులు పట్టించుకోరా అంటూ ప్రజలనుండి విమర్శలు కూడా వినపడుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం కిందనైనా కంపచెట్లు తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

## నులిపురుగులను సమూలంగా నిర్మూలిద్దాం

### వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి




**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** నులి పురుగులను సమూలంగా నిర్మూలించేందుకు కృషి చేద్దామని, నులిపురుగుల మూలంగా బడి పిల్లలు అనేక రుగ్మతల బారిన పడి, వీటివల్ల శారీరక, మానసిక ఎదుగుదలను కోల్పోతారని వైద్యాధికారులు డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. సోమవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య సిబ్బందితో కలిసి వారు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో బడి పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. రక్తహీనతకు కారణమయ్యే పలు రకాల పరాన్న జీవుల వ్యాప్తి గురించి విద్యార్థులకు తెలుపాలన్నారు. ఆరుబయట మలవిసర్జన చేయరాదని, వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగాన్ని అలవాటుగా చేసుకోవాలని గుర్తు చేశారు. వజ్రకరూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు నేడు ( మంగళవారం ) ఆల్బెండజోల్ 400 ఎం జి మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల్లో నులిపురుగుల ద్వారా సంక్రమించే రక్తహీనతను నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు ఏడాదికి రెండుసార్లు వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ లక్ష్మీదేవి, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, సూపర్వైజర్లు నాగ శంకర్, సుశీలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు, ఎం.ఎల్.హెచ్.పి లు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 285 సార్లు వినతులు

# ఇచ్చినా సమస్య పరిష్కారం కాలేదు..

**● తహసిల్దార్ చేసిన మోసానికి బలైపోయాను..**

**● ఓ రైతు ఆవేదన..!**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** తన సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 285 సార్లు వినతులు ఇచ్చినప్పటికీ తన సమస్య పరిష్కారం కాలేదని నల్లమాడ మండ లానికి చెందిన రైతు ఆంజనేయులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్లమాడ మండలంలోని పులగం పల్లి గ్రామ సర్వేనెంబర్ 382-3, 383 లో జక్కల వెంకట్రావు, ఇడగొట్టు వెంకటరమణ, సీతా మహాలక్ష్మి, కే శ్రీరాములు అనే రైతులకు 4.74 ఎకరాల భూమి ఉందని, జక్కల వెంకట్రావు అనే వ్యక్తి నుంచి 2019లో నేను భూమి కొనుగోలు చేశానని, నాకు వన్ బి వచ్చేలోపు ఆ భూమి డబుల్ రిజిస్ట్రేషన్ జరిగిందన్నారు. ఆ భూమికి సంబంధించి ఓ కౌలు పత్రాన్ని సృష్టించిన వెంకటరమణ వద్ద నల్లమడ మండల రెవెన్యూ అధికారులు డబ్బులు తీసుకుని భూమి మొత్తం ఆయనకే చెల్లుతుందని చెప్పారన్నారు. ఈ భూమికి సంబంధించి నా వద్ద అన్ని రికార్డులు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ విషయంపై ఉమ్మడి అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇప్పటివరకు 285 సార్లు వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని, అధికారులు తన రికార్డులను పరిశీలించి న్యాయం చేయా లని తరచూ కోరుతున్నప్పటికీ స్పందించడం లేదని కార్యాలయం ఎదుట సోమవారం అధికారులకు ఇచ్చిన వినతి పత్రాలను మెడలో వేసుకొని నిరసన వ్యక్తం చేశారు. వందలసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ అధికారులు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకో లేదని, తన వద్ద ఉన్న రికార్డులను పరిశీ లించి నా వైపు తప్పు ఉంటే ఎలాంటి శిక్ష కైనా తాను సిద్ధమని బాధిత రైతు వాపోయారు. భూమి కి సంబంధించి తనకు న్యాయం చేయాలని గత తహసిల్దార్ వద్దకు వెళితే అక్రమంగా జరిగిన ఇ.వెంకటరమణ రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని 2023 ఆగస్టు 28వ తేదీ జాయింట్ కలెక్టర్ కు నివేదిక కూడా ఇచ్చారన్నారు. ప్రస్తుత నల్లమాడ తహసిల్దార్ రంగనాయకులు ఇదే నివేదికను తారుమారు చేసి మొత్తం భూమి ఇ. వెంకటరమణా కు చెల్లుబాటు అవుతుందని జాయింట్ కలెక్టర్ కు నివేదిక ఇవ్వడం వెనుక పెద్ద మొత్తంలో డబ్బులు ముట్టాయన్నారు. నా రికార్డులను పరిశీలించి నాకు న్యాయం చేయాలని, నా రికార్డులు నకిలీవి అయితే నన్ను నా కుటుంబాన్ని జిల్లా బహిష్కరణ చేయాలని కోరారు.



## పోస్టర్ కేర్ గోడపత్రికలు విడుదల చేసిన కలెక్టర్..

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** తల్లితండ్రులు లేని ఆరు సంవత్సరాలు పైబడిన 18 సంవత్సరాల లోపు పిల్లలను రెండు సంవత్సరాల పాటు పెంచి ప్రేమ అనురాగలను పంచితే శాశ్వతంగా దత్తత పొందే అవకాశం కలుగుతుందని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ పేర్కొన్నారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ లోని అంతర్భాగమైన జిల్లా బాలల పరిరక్షణ ద్వారా అందుతున్న సేవలలో ఒకటైన "పోస్టర్ కేర్ "తాత్కాలిక సంరక్షణ సంబంధించిన గోడపత్రికను సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. పోస్టల్ కేర్ తల్లిదండ్రులు సంరక్షణ లేని పిల్లలకు తాత్కాలికంగా సంరక్షణ అందించే వ్యవస్థ అని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఐసిడిఎస్ పిడి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డిని ప్రజలు పట్టించుకోవడం లేదు

### వైసిపి తలపెట్టిన బాబు శిరిడి మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైసిపి క్యాడర్ దూరం

**ఎన్నికల ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం**

**వైఎస్ జగన్ పై మండిపడ్డ ఎమ్మెల్యే కందికుంట**

**ఈనెల 14న రైతులతో కలిసి ట్రాక్టర్ ర్యాలీ**

**కదిరి, మేజర్ న్యూస్ :** వైసిపి జగన్మోహన్ రెడ్డిని అసత్య ప్రచారాలను రాష్ట్ర పట్టించుకో వడంలేదని.. బాబు షూరిటీ.. మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని వైసిపి క్యాడర్ ప్రజలకు తీసుకెళ్లలాని భావిస్తే ప్రజల సైతం పట్టించుకోవడం వెంకటప్రసాద్ అన్నారు. సోమవారం పట్టణంలోని ఆర్ అండ్ బి బంగ్లా నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డికి గత ఎన్నికల్లో ప్రజలు బుద్ధిచెప్పిన ఆయనలో మార్పు రాలేదని విమర్శిం చారు. అసలు ప్రజల్లో తిరిగి దమ్ము ధైర్యం వైసిపికి లేదంటూ విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ .. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేడు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. వారం రోజుల క్రితం జగన్మోహన్ రెడ్డిలోని రాక్షసానందం ఏమిటంటే.. వర్షాలు పడలేదని ఈ ఆనందం మీద కూడా వరుణ దేవుడు నీళ్లు చల్లి ఆర్పి వేశారని తెలిపారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చూడలేని జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో కుట్ర రాజకీయాలు తెర లేపారని ఆరోపిం చారు. ఈనెల 14న ముఖ్యమంత్రి చంద్ర బాబు అన్నదాత సుఖీభవ పథకం అమలుపై రైతులు సంఘీభావంగా ట్రాక్టర్ ర్యాలీని జయప్రదం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపు నిచ్చారు. ఈ ర్యాలీ పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి ప్రారంభమవుతుందని రైతులు పాల్గొనాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. భారతదేశ చరిత్రలో రాష్ట్రంలో ఎవరు ఇవ్వలేనంత సంక్షే మాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నా యుడు అమలు చేస్తు న్నారని ఎమ్మెల్యే తెలిపారు. సమావేశం లో టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# హొన్నంపల్లి పంచాయతీలో అక్రమ లేఅవుట్

**పరిగి మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం హొన్నంపల్లి పంచాయతీ ఇందిరమ్మ కాలనీ జాతీయ రహదారి పక్కన ఎటువంటి అనుమతులు లేకుండా సర్వే నంబర్ 243-4ఏ1లో 1ఎకరా 18సెంట్లు భూమిలో 34 ప్లాట్లు ఏర్పాటు చేశారు. లేఅవుట్లు వేస్తున్న వ్యాపారులు నిబంధనలు పాటించడం లేదు. కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎటువంటి అనుమతులు లేకుండా పంట భూములను ఇళ్ల స్థలాల లేఅవుట్లుగా మార్చేస్తున్నారు. లేఅవుట్‌కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయంటూ జంగలపల్లికి చెందిన కొంతమంది ప్రచారం చేస్తూ ప్లాట్‌ల అమ్మకాలకు సిద్ధమయ్యారు. ప్లాట్లకు సంబంధించిన అనుమతులు చూపించండి అని కోరగా అన్ని ఉన్నాయి అని అన్నారు. పంచాయతీ సెక్రెటరీ ఆదినారాయణ వీఆర్వో గంగాధర్ నీ సోమవారం వివరణ కోరగా ఈ లేఅవుట్ అనుమతులకు సంబంధించి మా దగ్గరకు ఎవరు రాలేదు, వెంటనే ప్లాట్లులో రాళ్ళను తొలగించి నోటీసులు జారీ చేస్తామన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన రఘువీర రెడ్డి

**-బిజెపి తొత్తుగా వ్యవహరిస్తున్న ఎన్నికల కమిషన్.**

**-సుప్రీం కోర్ట్ ఎన్నికల కమిషన్ తీరును సుమోటాగా స్వీకరించాలి.**

**-కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రఘువీరా డిమాండ్.**



**మడకశిర మేజర్ న్యూస్:** భారత ఎన్నికల కమిషన్ ఎన్ని తప్పులు చేయాలో అన్ని తప్పులు చేసిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు రఘువీరారెడ్డి పేర్కొన్నారు.సత్య సాయి జిల్లా నీలకంఠాపురం గ్రామంలో బీజేపీ పై రఘువీరా ఫైర్ అయ్యారు.ఎలక్షన్ కమీషనర్ల నియయకంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని తొలగించడం విడ్డురంగా ఉంది అన్నారు తద్వారా భారత ఎన్నికల కమిషన్ బిజెపికి తొత్తుగా మారిందని ఆయన ఆరోపించారు.ఎన్నికల తేదీలు ప్రకటించటం కానీ,బీజేపి కోరిక మేరకు తేదీలు మార్చటం వంటివి చేస్తూ తన ఉనికికే ప్రమాదంగా ఎన్నికల కమిషన్ తయారైంది అన్నారు. హర్యానాలో సీసీటీవీ ఫుటేజ్ అడిగితే రూల్ 93 ను సెంట్రల్ హెూం మినిస్ట్రీ ద్వారా మార్చుకొని డేటా ఇవ్వకుండా పోవటం. మహారాష్ట్ర లో పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల మధ్య అంతరం 4నెలలు 5 సంవత్సరాలలో షుమారు 50,లక్షల ఓట్లు చేరిస్తే ఆ నాలుగు నెలల వ్యవధిలో 40లక్షల ఓట్లు చేర్చటం. 4% కు మించి డీవియేషన్ వుంటే సరి చెయ్యాలి, అటువంటిది 8%కు మించి వున్నా పరిశీలించకపోవడం చూస్తే ఎన్నికల కమిషన్ తీరు పట్ల ప్రజా ఉద్యమం తప్పదన్న హెచ్చరిక ఆయన చేశారు . ముఖ్యంగా రాహుల్ గాంధీ బెంగళూరు సెంట్రల్ లో మహాదేవపురలో స్పష్టంగా ఆధారాలతో రాహుల్ గాంధీ నిన్న విషయాలు బయటపెట్టారు. ఇప్పుడు బీహార్ లో నిర్వహిస్తున్న ఎలక్షన్ లో 65లక్షల ఓట్లు తీసివేస్తున్నారు తొలిగించిన ఓటర్ల జాబితా అడిగితే ఇవ్వటం కుదరదు అంటున్నారు. సుప్రీం కోర్టు చెప్పిన ఓటర్ ఐడి, రేషన్ కార్డు, ఆధార్ ను పరిగణలోకి తీసుకోక పోవటం. విచారకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ డిజిటల్ ఓటర్ల జాబితా మరియు సీసీటీవీ ఫుటేజ్ అడుగుతుంది అవి ఇవ్వటానికి ఏమిటీ అభ్యంతరం అని ఆయన ప్రశ్నించారు ? ప్రజాస్వామ్యం కాపాడటం కోసం రాహుల్ గాంధీ ఆధారాలతో మాట్లాడుతుంటే ఆయనకు నోటీసులు ఇచ్చి భారత ఎలక్షన్ కమిషన్ తన బాధ్యతల నుంచి తప్పుకొని వేధింపులకు దిగటం ఎంతవరకు సమంజసం అన్నారు.. దీనికి నైతిక బాధ్యత వహించి కేంద్ర ప్రభుత్వం పదవి నుండి వైదొలగాలి అని ఆయన డిమాండ్ చేశారు. దేశ ప్రజాస్వామ్యం పరిరక్షణ కోసం రాష్ట్రపతి కలుగజేసుకోవాలి. సుప్రీం కోర్టు ఇది సోమోటో గా తీసుకొని నిర్ణీత సమయం కేటాయించి దర్యాప్తు చేయించాలన్నారు. భారత ఎన్నికల కమిషన్ ఉత్తమ తప్పుల్ని కప్పిపుచ్చుకోవడానికి మరిన్ని తప్పులు వెలుగు చూస్తాయన్న భయంతోనే రాహుల్ గాంధీ ని అరెస్టు చేశారని అవసరం ఏముంది అని కూడా ఆయన ప్రశ్నించారు అనుమతి తీసుకుని ఎన్నికల కమిషన్ కార్యాలయం వద్దకు వస్తే అరెస్టు చేయడానికి ఆయన తీవ్రంగా తప్పుపట్టారు భవిష్యత్తులో ఎన్నికల కమిషన్ తీరుపై దేశవ్యాప్త ఉద్యమం తప్పదని ఎందుకంటే ప్రజాస్వామ్యం మనగడం కోసం అన్ని పార్టీలు సమాయత్తం అవుతున్నారని ఆయన పేర్కొన్నారు.

# మైనర్లు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు

## ఎస్ఐ వీరేష్



**అగళి మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు తమ పిల్లలకు ద్విచక్ర వాహనాలను ఇవ్వకూడదని మైనర్లు డ్రైవింగ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని ఎస్సై వీరేష్ తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు నిబంధనలు పాటించాలని ఎస్ ఐ వీరేష్ తెలిపారు. సోమవారం సాయంత్రం వాహనాలు తనిఖీ చేశారు.వాహనాలు తనిఖీ లో భాగంగా మోటార్ సైకిల్ ను నడుపుతున్న ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్ వెళ్లకూడదని, మైనర్ల కు వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. మద్యం తాగి వాహనాన్ని నడపడం కాని అతివేగంగా వాహనాన్ని నడపకూడదని రోడ్డుకు ఎడమ భాగానే డ్రైవ్ చేయాలని సూచించారు. జాతీయ రహదారి దాటేటప్పుడు రెండు వైపులా నుంచి వాహనాలు రాకపోకలు గమనించాక ముందుకు వెళ్లాలన్నారు. వాహన చోదకులు డ్రైవింగ్ లైసెన్సు ఆర్సి కార్డు, ఇన్సూరెన్స్ పత్రాలు తమ వద్ద ఉంచుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే స్ఫూర్తితో ప్రజల సమస్యలపై గ్రీవెన్స్..

టిడిపి సీనియర్ నాయకులు రామ్మూర్తి నాయుడు




**రామగిరి మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రజా అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అభివృద్ధి చేసింది. ప్రజా సంక్షేమ పాలనలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇటీవలే మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని మహత్తరంగ సాగిస్తోంది ఈ కార్యక్రమంలో ప్రజలు నేరుగా తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు తెలియజేసి తక్షణ పరిష్కారాన్ని పొందవచ్చు. సోమవారం మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలంలోని పేరూరు 2 పంచాయతీ దుబ్బార్లపల్లిలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ స్ఫూర్తితో ప్రజల సమస్యలపై గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దుబ్బార్లపల్లి ప్రజలు అర్జీల రూపంలో తమ సమస్యలను అధికారులకు ప్రజాప్రతినిధులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాట్లాడుతూ మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలకు తక్షణ పరిష్కారాన్ని పొందవచ్చని ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పరందామయాదవ్, మండల కన్వీనర్ సుధాకర్, సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాలు, మాజీ కన్వీనర్ సుబ్బరాయుడు, అప్పి రెడ్డి ,సుబ్బు, దాదా పీర్ ,తెలుగు యువత అధ్యక్షులు బ్రహ్మ, మండల మరియు స్థానిక నాయకులు ఓబుల పతి, వరద రాజా, కుళ్లాయప్ప, వెంకటేశ్వర్లు, నారాయణస్వామి, బూతు కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలి :ఎస్ఐ



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** క్రీడలపై విద్యార్థులు తప్పక అవగాహన పెంచుకుంటే భవిష్యత్తు బంగారు బాట అవుతుందని వన్టౌన్ ఎస్ఐ కేతన్నా తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని క్రీడా మైదానంలో ఏపీ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం కార్యదర్శి గోట్లూరు బండి శివ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఇంటర్ డిగ్రీ విద్యార్థులకు పలు క్రీడలపై అవగాహన కల్పించారు. అనంతరం బండి శివ గౌడ్ మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత, ప్రాధాన్యత ఉన్నదని తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిస్తే క్రీడాకోటాలో మంచి ఉద్యోగాలు కూడా సంపాదించే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల ఆగస్టు 15వ తేదీ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కబాడీ, వాలీబాల్, 100 మీటర్ల పరుగుపందెం నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ఎస్సై కేతన్న మాట్లాడుతూ..... చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి ఆసక్తిని కనపరచాలని తెలిపారు. ఏపీ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం చేపట్టిన ఈ క్రీడల పై అవగాహన చేపట్టడం విద్యార్థులకు ఎంతో ఉపయోగమని తెలుపుతూ ఏపీఎస్ఎఫ్ సంఘమును వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి అందజేత



**చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్** మండలంలోని మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ స్కూల్ చైర్మన్ బయన్న ఆధ్వర్యంలో పంకాల కేశవరెడ్డి విద్యార్థులకు క్రీడా సామాగ్రి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ ఇదే స్కూల్ లో పూర్వ విద్యార్థి గా చదువుకున్నాని మనం ఎంత గొప్పగా ఎదిగిన కన్నవారిని,సొంత ఊరిని మనపాఠశాల ను ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర ఉత్సవాలు

- పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్: పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 11, 12వ తేదీలలో పవిత్ర ఉత్సవాల వేడుకలు ఆలయ అభివృద్ధి కమిటీ, భక్తాదుల నడుమ ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ సందర్భంగా మొదటి రోజు సోమవారం శ్రీ భూలీలా సమేత లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించిన నాగశేషు పడగ పీఠముపై సాంప్రదాయ పద్ధతిలో అర్చకులు సుదర్శన చార్యులు, నాగ నరసింహ, వేద మంత్రాలు మంగళ వాయిద్యాల నడుమ ఆశీనులు చేశారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ వారు నిర్వహించారు. మంగళవారంతో పూర్ణాహుతి అనే కార్యక్రమముతో ముగుస్తుందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మెటికల కుళ్లాయప్ప, సాగా సురేష్, రంగా శ్రీనివాసులు, గుద్దుటి రామాంజనేయులు, దత్త శివ, శంకర సంజీవులు, బిళ్ళే నాగప్ప, ఎస్బిహెచ్ఎస్ వాలంటీర్లు సుఖానంద, నాగరాజు, పెద్దన్న అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కరించడమే కూటమి ధ్యేయం

- మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో టిడిపి నాయకులు

**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ప్రజల సమస్యల పరిష్కరించడమే ప్రధాన ధ్యేయంగా టిడిపి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని ధర్మవరం మండల టిడిపి నాయకులు పేర్కొన్నారు. సోమవారం టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ మహేష్ చౌదరి ఆధ్వర్యంలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మండలంలోని మల్కాపురం పంచాయతీలోని నాగలూరు, మల్కాపురం, గొల్లపల్లి, బడన్నపల్లి గ్రామాల ప్రజల నుండి సమస్యలపై వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమం మండల టిడిపి నాయకులు మాజీ జెడటిసి మేకల రామాంజనేయులు మండల కన్వీనర్ పోతుకుంట లక్ష్మన్న, మాజీ కన్వీనర్ గోట్లూరు శ్రీనివాసులు, చిగిచెర్ల రాఘవరెడ్డి, చిగిచెర్ల ఆనంద్, బడన్నపల్లి రామాంజి, మహిళా నాయకురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. సందర్భంగా మహేష్ చౌదరి మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని సందర్శించి మీ సమస్య మా బాధ్యత కార్యక్రమా న్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. కొన్ని సమస్యలు సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. జిల్లా సమస్యలు ఏమైనా ఉంటే జిల్లా నాయకులు దృష్టికి రాష్ట్ర సమస్యలు కూడా రాసిన దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. టిడిపి ప్రభుత్వంలో ప్రతి వ్యక్తి సమస్య కోసం కార్యాలయాలతో తిరగకుండా తామే వారి వద్దకు వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు




# హర్ ఘర్ తిరంగాలో.. త్రివర్ణ దీపాలంకరణ.

- ప్రజలందరూ తమ ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగరవేయాలి.
- ఎంపీడీవో సాయి మనోహర్.



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో హర్ ఘర్ తిరంగాలో భాగంగా త్రివర్ణ దీపాలంకరణను నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... జాతీయ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమం క్రింద, మండల అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగిందన్నారు. హర్గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పతాకంతో కూడిన సెల్ఫీని అధికారిక వెబ్ సైట్ యాప్ లో అప్లోడ్ చేయాలని, అలాగే హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో వాలంటీర్గా నమోదు కావాలని అధికారులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ, మన దేశంపై గర్వాన్ని, దేశభక్తి భావనను ప్రతి మనసులో విస్తరింపజేయడమే లక్ష్యమని వారు తెలిపారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- ఆర్డీవో మహేష్



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్:** ధర్మవరం డివిజన్లోని 8 మండలాలలో ఆగస్టు 11వ తేదీ నుండి 15వ తేదీ వరకు ఉన్న సమాచారం మేరకు భారీ ఉరుములు, పిడుగులతో కూడిన వర్షాలు పడే సూచనలు ఉన్నందున డివిజన్ ప్రజలందరూ కూడా అప్రమత్తంగా ఉండాలని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... ధర్మవరం డివిజన్లోని అన్ని తాసిల్దార్ కార్యాలయము నందు కమాండ్ అండ్ కంట్రోల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ధర్మవరం ఆర్డీవో కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సెల్ నెంబర్ 9866057959 కు సమాచారం ప్రజలు అందించవచ్చునని తెలిపారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార పంపిణీ

- ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ తిపేంద్ర నాయక్



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల క్షయ వ్యాధికి మందులు మింగుచున్న వ్యాధిగ్రస్తులకు ధర్మవరం ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. ఎమ్.తిప్పేంద్ర నాయక్ , జిల్లా క్షయ నివారణ మెడికల్ ఆఫీసర్ డా. గాయత్రి ఆధ్వర్యంలో సంగ్వా హైటెక్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఇచ్చిన కంది పప్పు, వేరుశెనగ విత్తనాలు, శెనగలు, గోదం పిండి, రాగి పిండి, పామాయిల్, కోడి గుడ్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... 170 మంది క్షయ వ్యాధిగ్రస్తులకు ఈ ఆహారం ఎంతగానో ఉపయోగపడటమే కాకుండా చక్కటి ఆరోగ్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ పి. పి. యం కోఆర్డినేటర్ నాగేంద్ర ,అర్బన్ కమ్యూనిటీ ఆర్గనైజర్ లక్ష్మీనారాయణ,క్షయ వ్యాధి నివారణ విభాగం, సూపర్ వైజర్ క్రిష్టప్ప, బాలాజీ , చంద్ర కళ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# మురికి కాలువలో పడి చేనేత కార్మికుడు మృతి

- వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్.



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీదేవి థియేటర్ వద్ద మురికి కాలువలో పడి బసవన్న కట్ట వీధికి చెందిన సుపారి నాగరాజు (60) అనే చేనేత కార్మికుడు ఆదివారము రాత్రి మృతి చెందాడు. వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సుపారి నాగరాజు పట్టుచీరలు మడత వేస్తూ జీవనాన్ని కొనసాగించేవాడని, తరచూ మద్యాన్ని సేవిస్తున్న క్రమంలో ఆదివారం రాత్రి కూడా మద్యం సేవించి డ్రైనేజీ పక్కన పడిపోయాడు. దీంతో ఆదివారం రాత్రి కురిసిన వర్షం రావడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన నీరు అధికం కావడంతో డ్రైనేజీలో పడి చనిపోవడం జరిగిందని తెలిపారు. సోమవారం పారిశుద్ధ్య కార్మికులు డ్రైనేజీలను శుభ్రం చేస్తుండగా నాగరాజు మృతదేహం బయటపడింది అని తెలిపారు. దీంతో శవాన్ని స్థానికులు గుర్తించడంతో మృతుని కుమారుడు మనోహర్ కు సమాచారం అందించారు. కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందని తెలిపారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందించామని వారు తెలిపారు.

# మహిళలకు ఫ్రీ గ్యాస్ ఎక్కడ..?

## అబద్ధాలతో మోసగిస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెబుదాం.....

**నల్లమాడ మేజర్ న్యూస్:** రాష్ట్రంలో అధికారం చేపట్టి సుమారు 14 నెలలు గడిచిన ఇచ్చిన ఏ వాగ్దానం నెరవేర్చిన పాపాన పోలేదని బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పేమన కుంటపల్లి తాండాలో మండల కన్వీనర్ చిట్టి పాల ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి బీసీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోరకల రమణ ఎంపీపీ డుంగా వత్ సునీత బాయ్ గ్రామ సర్పంచ్ ఆనంద నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ప్రజలనుమోసం చేసి ఓట్లు వేయించుకుని గద్దెనెక్కి ఓట్లు వేసిన ప్రజలకే తూట్లు పొడుస్తున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారంటే అది ఒక చంద్రబాబు నాయుడు అన్నారు. జగనన్న ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేవన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరకపోవడమే గాక మోసపూరిత కపట ప్రేమతో ప్రజలను వంచిస్తున్నారని తెలిపారు. విద్యా దీవెన జగనన్న అమ్మఒడి అనేక సంక్షేమ పథకాలు పేర్లు మార్చి తండ్రి కొడుకులు ఇద్దరు వారి ఊహల్లో నుంచి పుట్టుకొచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు భవిష్యత్తులో ప్రజలకు మోసం చేసే వ్యక్తి పట్ల



అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు అందుకోసం నాయకులు కార్యకర్తలు గ్రామాలలో చంద్రబాబు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు వివరించి పార్టీని బలోపేతం చేయాలని నాయకులను కోరారు ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు కుళ్లాయప్ప బొజ్జినాయక్ ఎంపీటీసీలు మాజీ డీలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు నాయకులు నాగరాజు నాయుడు ఏ ఎన్.చంద్రశేఖర్ రెడ్డి. గోవింద్ రెడ్డి లు.సతీష్ యాదవ్ రామకృష్ణారెడ్డి. కుటాలపల్లి రంగారెడ్డి.శివారెడ్డి. మైనార్టీ నాయకుడుషంషీర్. వెంకటేష్ నాయక్.కే సూర్యనారాయణ. బాలాజీ నాయక్. గణేష్ నాయక్. జగదీష్ నాయక్. వెంకటేష్ నాయక్. బాలాజీ నాయక్ తిరుపాల్ నాయక్.. తులసి.బాయ్.జూమ్ జి భాయ్.చావలి బాయ్. తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వర్షం రాకతో హర్షం

## అయ్యప్పస్వామి విగ్రహానికి చక్రస్నానం

**ఓబుల దేవర చెరువు, మేజర్ న్యూస్ :** వారం రోజులుగా వర్షాలు కురిసిన సందర్భంగా మండల కేంద్రానికి సమీపంలో ఎం.కొత్తపల్లి బండపై శ్రీధర్మశాస్త్ర అయ్యప్పస్వామివారి సన్నిధానంలో సోమవారం స్వామివారి పంచలోహ విగ్రహానికి చక్రస్నానం పూజలు నిర్వహించారని ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులు నాయుడు గురుస్వామి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం శ్రావణ సోమవారం దశమి పురస్కరించుకుని వర్షం కోసం స్వామివారి విగ్రహానికి 101 బిందెలతో జలాభిషేకం పూజలు నిర్వహించగా, అదే రోజు సాయంత్రం నుండి వారం రోజులుగా వర్షాలు కురిసి కుంటలు,వాగులు,వంకలు పొంగి పొర్లి చెరువుల్లోకి నీరు చెయడంతో హర్షం వ్యక్తం చేస్తూ....శ్రావణ మూడో సోమవారం స్వామివారి పంచలోహ విగ్రహానికి పసుపు, కుంకుమ,జలాలతో చక్రస్నానం పూజలు నిర్వహించి అనంతరం క్షీరాభిషేకం,కర్పూర హారతులు పట్టి,నైవేద్యం సమర్పించి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు



తెలిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు టైలర్ రాము తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు చరాచర జీవరాశులకు,పాడి పంటలకు సమృద్ధిగా లభిస్తాయని,గ్రామీణ ప్రాంతాలు నిత్య కళ్యాణం పచ్చ తోరణాలుగా వెలుగొందుతాయని ఆనందం వ్యక్తం చేశారు.ఈకార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు పిట్టా ప్రభాకర్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ టైలర్ నిజాం వలి,ధర్మజాగరణ ప్రచారక్ చంద్రశేఖర్,సుహాషిని, శివాలయం నిర్మాణ దాత మహమ్మద్ రఫీ,హెల్పర్ రవి,బ్యాంక్ శీను,అనిమేటర్ బాలు,బిజెపి మండల అధ్యక్షుడు వీర,కో ఇంఛార్జ్ నరేష్,డబురువారిపల్లి రవి,పూజారి రమణ,భక్తులు లక్ష్మీపతి రెడ్డి,రాయల్ కుమార్,యువసేవకులు మల్లెల రమేష్,అంజనప్ప, సోదీ నాగరాజు,టైలర్ రాము, రైతులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హెూటల్ గార్డెన్ ప్రారంభోత్సవం



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలో అనంతపురం రోడ్డులో భారత్ పెట్రోల్ బంక్ వద్ద ఏర్పాటు చేసిన హెూటల్ అభివృద్ధి గార్డెన్ ను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, మున్సి పల్ చైర్ పర్సన్ దిల్షా దున్నిసాలు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కదిరి పట్టణ అభివృద్ధిలో ముఖ్యంగా ఆహారం పదార్థాలు ఇతర వాసులకు అందించినప్పుడు కదిరి పట్టణానికి మంచి పేరు వస్తుందని.. కొనియా డారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాహావుద్దిన్, ఇస్మాయిల్, ఓంప్రకాష్, బండారు మురళి, పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు హిందూపురం బిజెపి పట్టణ అధ్యక్షురాలు అంజలి రమేష్ రెడ్డి



అధ్యక్షతన హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్ రెడ్డి, సంపర్కాభియాన్ రాష్ట్ర కన్వీనర్ మేడిపర్తి హరి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ దేవేంద్ర, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి జిల్లా ఉపాధ్యక్షులు తిరుమలేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరంగా ర్యాలీ కన్వీనర్ రవితేజ రెడ్డి, జిల్లా కార్యదర్శి రమ్య, మహాలక్ష్మి, అనిత, హసీనా, లక్ష్మి, జిల్లా మీడియా సెల్ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అశోక్, నగేష్, లేపాక్షి మండల అధ్యక్షుడు నరసింహమూర్తి, ఎంపీటీసీ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు శంకర్, శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, గోవిందా, శేఖర్, అనిల్, అర్జున్ నాయక్, చంద్రాయుడు, ఉదయ్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సాయి, సునీల్, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు జయకృష్ణ, ప్రధాన కార్యదర్శి రవి, రమేష్, కార్తీక్, కిష్టప్ప, నరేష్, శ్రీనివాసులు, సంగారెడ్డి, వెంకటరెడ్డి, సంజీవ్ మూర్తి, భాషా, నాగరాజు మరియు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూదరులు అరెస్టు

## రూ.2230 నగదు స్వాధీనం

**అగళి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్యార గొండన పల్లి గ్రామ శివారుల్లో పేకాట జూదమడుతున్న 5 మంది జూదరులను అరెస్టు చేసి వారి నుండి రూ. 2230 రూపాయలతో పాటు 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకొనట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు. జూదం ఆడుతున్నట్లు సమాచారం రావడం తో సిబ్బంది తో వెళ్లి పేకాట స్థావరం పై దాడి చేసి ఐదు మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి 2230 రూపాయల నగదు తోపాటు 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ వివరించారు. గ్రామాలలో ఎవరైనా పేకాట జూదము,, మట్కా, కర్ణాటక మద్యం విక్రయాలు, గంజాయి విక్రయా లు తదితర వాటిపై ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులను ఎస్సై కోరారు.

# నిండిన గాజులపల్లి చెరువు.



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** గత నాలుగు రోజులనుండి సత్యసాయి జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పుట్టపర్తి మండల పరిధిలోని గాజులపల్లి చెరువు నిండి సోమవారం మరువ పారుతుంది. ఈ చెరువు నుండి మరువ నీరు వంగ పేరు నది ద్వారా క్రింది ప్రాంతమైన నిడిమామిడి, కొట్లపల్లి, ఇరగరాజు పల్లి, మీదుగా వంగ చిత్రావతి నదిలోకి కలుస్తుంది. ఆదివారం రాత్రి ఎగువ ప్రాంతాలైన పెనుకొండ ,సోమందేపల్లి మండలాల్లో కురిసిన భారీ వర్షాలకు ఈ చెరువు లోకి నీళ్లు చేరి అరువు పారుతున్నట్టు రైతులు తెలిపారు. ఈ నది ప్రవహించడంతో నీటి కొరత ఈ పంటకు తీరనుందని హర్షం వ్యక్తం చేశారు. దీంతోపాటు మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి నుండి సోమవారం ఉదయం వరకు వర్షాలు కురిసాయి. దాంతో మండలంలోని బత్తలపల్లి ,గువ్వలగుట్టపల్లి, వెంగళమ్మ చెరువు, శాప చెరువు, యనమలపల్లి, బుక్కపట్నం చెరువులకు వంకల ద్వారా చెరువుల్లోకి నీరు చేరుతోంది.

# పట్టపగలే మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ



**అమరాపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వీరాపురం గ్రామానికి చెందిన ఒక్కలిగా హనుమంతరాయప్ప భార్య అమ్మాజమ్మ గొర్రెలు కాపు కాస్తుండగా మిట్ట మధ్యాహ్నం 12 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తి వెనుకంటే వచ్చి ఒక్కసారిగా కర్చీఫ్ లాంటి గుడ్డతో నోటికి అదుముకొని మెడలో ఉన్న తాళి దారాన్ని లాక్కొని పరారైనట్లు బాధితురాలు తెలిపింది. తాళి దారంలో మొత్తం 36 బంగారపు గుండ్లు మరియు ఒక ప్రధాన తాళి, లక్ష్మీ తాళి ఉండగా అందులో 30 గుండ్లు ఒక తాళి తీసుకొని దొంగ పరారైనట్లు ఆమె తెలిపింది. ఆమె దగ్గర ఉన్న ఆరు గుండ్లు ఒక ప్రధాన తాళి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తున్నట్లు ఆమె వాపోయింది. ఇది ఏమైనాప్పటికీ పొలాల్లో మరియు దారిలో ఒంటరిగా మహిళ లు వెళ్లకుండా జాగ్రత్త పడాలని మనవి.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**పరిగి మేజర్ న్యూస్ :** మండలంలోని నరసాపురం పంచాయతీ పరిధిలోని ఎన్. ముద్దిరెడ్డిపల్లి గ్రామంలో సోమవారం సికె. గంగాధరప్ప(44) పొలంలో ఉరివేసుకొని వేసుకొని చనిపోయాడు .పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఒక వారం నుంచి అత్యధికంగా మద్యం సేవిస్తూ అన్నం తినకుండా ఉంటున్నాడు. రెండురోజుల నుంచి మద్యం త్రాగడానికి డబ్బులు ఇవ్వకపోవడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అనంతరం హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ గారిచే శవ పరీక్ష నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## డివిజన్ స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఆర్, ఎస్,కె,ఇన్‌ఛార్జులకు ఏపీసీఎన్ఎఫ్, అవగాహన..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మాడకశిర ఎంపీడీవో,ఆఫీస్ నందు మూడు రోజులు11 నుండి 13వ తేదీ వరకు డివిజన్ స్థాయి.టి.ఒ.టి ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణలో ఆర్,ఎస్,కె,సిబ్బందులకు ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ న్యాచురల్ ఫార్మింగ్ ఎపిసి ఎన్,ఎఫ్,పై అవగాహన కల్పించారు మొదటి రోజు ఎంఎంటీఐ,రమేష్,ఏటీఎం, మోడల్,ఎ గ్రేడ్ మోడల్ పిఎండిఎస్ డిఆర్పియం మోడల్.గురించి శిక్షణ ద్వారా డివిజన్ 5మండలాల నందు ప్రకృతి వ్యవసాయం విస్తరణ కోసం అవసరమైన సమాచారాన్ని మరియు అమలు విధానాలను టిఓటి లో భాగంగా తెలియచేయడం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన మడకశిర ఏవో,తిమ్మప్ప,అగళి ఏవో,నాగరాజు డివిజన్ యూనిట్ ఇంచార్జ్ మరియు కమ్యూనికేషన్స్, పాల్గొన్నారు.

# ఆమడగూరు టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ డైరెక్టరుకు సన్మానం



**కదిరి, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా ఆమడగూరు మండలం పూలుకుంట పల్లిపంచాయతీ లో ఉన్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చవల నంజప్ప గారికి కొత్తచెరువు మార్కెట్ యార్డ్ మెంబర్గా వెనకబడిన వర్గాలు అయినటువంటి ఎస్సీ కులానికి చెందిన నంజప్ప గారికి ఆమడగూరు మండలంలో ఈ అవకాశం కల్పించడం నాకు ఎమ్మెల్యే పల్లె సింధూర మేడం మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డిసార్ గారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోపాల్ రెడ్డి మాజీ కన్వీనర్ రాజారెడ్డి డీలర్ భాస్కర్ రెడ్డి టిడిపి అధికార ప్రతినిధి తిరుపాల్ భాస్కర్ రెడ్డి మాజీ డీలర్ గంగులప్ప ,డీలర్ రెడ్డప్ప ,మూర్తి ,చిన్న రెడ్డప్ప, పాల్గొన్నారు.

# పురం అభివృద్ధిలో బాలయ్య కృషి ఎనలేనిది

**- దశాబ్దాల కల రోడ్లు భవనాల శాఖ నుండి రూ.45 కోట్లు విడుదల**
**- ఎమ్మెల్యే పి ఏ వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డి.ఈ.రమేష్ కుమార్**



**హిందూపురం మేజర్ న్యూస్:-** పురం అభివృద్ధి లో బాలయ్య కృషి ఎనలేనిది అని, దశాబ్దాల కళ రోడ్లు భవనాలు శాఖ నుండి రూ.45 కోట్లు విడుదల కావడం బాలయ్య కృషి ఎనలేనిది అని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ లు పేర్కొన్నారు. స్థానిక పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయం లో సోమవారం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్ లు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ప్రత్యేక చొరవతో నియోజకవర్గం లో హిందూపురం పట్టణం, మూడు మండలాల్లో ఆర్ అండ్ బి రహదారులు, కాలువలు, కల్వర్టుల నిర్మాణం కోసం రూ .45 కోట్ల రోడ్లు, భవనాల శాఖ నుంచి విడుదలయ్యాయి అన్నారు. అందుకు సంబంధించిన పరిపాలన అనుమతి ఉత్తర్వులు ప్రదర్శించారు. ఇప్పటికే నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు నుండి రూ .92 కోట్ల కి సంబంధించిన అన్ని అనుమతులు పొంది టెండర్ దశలో ఉందన్నారు .అలాగే ఆహుడా నుంచి రూ .15 కోట్లు కూడా పరిపాలన అనుమతి పొందిందన్నారు. అదేవిధంగా అమృత్ పథకం ద్వారా 108 కోట్లతో సివేజ్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు వారు పేర్కొన్నారు . హిందూపురం అభివృద్ధి కోసం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఇటీవల కేంద్ర మంత్రులను కూడా కలిశారు అన్నారు. రూ.45 కోట్లు నియోజకవర్గంలో ముఖ్యమైన రహదారులు నిర్మాణం చేపట్ట బోతున్నట్లు ఇందులో భాగంగా చిలమత్తూరు రోడ్డు వెడల్పు కు, రహదారి నిర్మాణం కోసం అలాగే లేపాక్షి రాష్ట్ర సరిహద్దు రహదారి వెడల్పు, బసవనపల్లి రోడ్డు , పెన్నా నది వంతెన, బసనపల్లి రోడ్డు కొందూరు నుండి రాచపల్లి చలివెందల మీదుగా రహదారి నిర్మాణం, చిత్రావతి నది వంతెన నుండి హిందూపూర్ ,కొడికొండ లేపాక్షి రోడ్ మీదుగా రహదారి, వంతెనల నిర్మాణం,కంచిసముద్రం వంతెనలు, పట్టణంలో హిందూపురం కదిరి రహదారి, అదేవిధంగా కొట్నూర్, చౌడేశ్వరి కాలనీ వంతెనలు నిర్మాణం ఇలా ముఖ్యమైన వాటివి ఈ నిధులతో నిర్మాణం చేపట్టినట్లు వారు తెలిపారు.

# ఆర్డీటి సేవలకు సహకరించండి

**అమిత్ షాను కోరిన ఎంపీలు, ఎమ్మెల్యేలు**



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి** అనంతపురం కేంద్రంగా పనిచేస్తోన్న రూరల్ డెవలప్ మెంట్ ట్రస్టు ఎఫ్.సి. ఆర్. ఎ పునరుద్ధరణ విషయంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జోక్యం చేసుకోవాలని తెలుగుదేశం ప్రజాప్రతినిధులు కోరారు. సుమారు ఐదున్నర దశాబ్దాల కాలంగా పేదలకు సేవలందిస్తున్న ఆర్డీటీ సంస్థకు విదేశీ విరాళాల సేకరణకు సత్వరం అనుమతులు మంజూరు చేయాల్సి%శీ%దిగా విజ్ఞప్తి చేశారు. సోమవారం మధ్యాహ్నం పార్లమెంట్ భవనంలో హోమ్ మంత్రి కార్యాలయంలో కేంద్ర మంత్రి కే.రామ్మోహన్ నాయుడు సారథ్యంలో పలువురు టిడిపి ఎంపీలు, ఉమ్మడి అనంతపురం జిల్లా ఎమ్మెల్యేలు అమిత్ షాను కలిసి వినతిపత్రం సమర్పించారు.
అత్యంత దుర్భిక్ష ప్రాంతమైన అనంతపురం జిల్లా కేంద్రంగా దశాబ్దాల కాలంగా ఆర్డీటీ ప్రజలకు సేవలందిస్తున్న విషయాన్ని వారు హోంమంత్రికి వివరించారు. 2021 నుంచి ఆర్డీటీ కి విదేశీ విరాళాల సేకరణ కార్యక్రమానికి విఘాతం కలిగిన విషయాన్ని వారు ఆయనకు తెలిపారు. అందుబాటులో ఉన్న ఆర్డీటీ విదేశీ విరాళాల వినియోగంపై కూడా ఆంక్షలు విధించడం ఆ సంస్థ కార్యకలాపాలు కొనసాగించటకు అవరోధంగా మారిందన్నారు. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన మేరకు ఎఫ్ సి ఆర్ ఎ పునరుద్ధరణకు ఆర్డీటీ మూణ్ణెల్ల కిందట తాజా దరఖాస్తును సమర్పించిందన్నారు. ఈ నేపథ్యంలో సదరు దరఖాస్తును పరిశీలించి సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని వారు అమిత్ షాను కోరారు. అనంతపురం జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో అత్యంత మారుమూల ప్రాంతాల్లో ఆర్డీటీ విశేష సేవలందిస్తోందని వారు పేర్కొన్నారు. అలాంటి సంస్థ కార్యకలాపాలు మరింత విస్తృతం కాగలిగితే పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. రాజకీయాల మరకలంటని ఆర్డీటీ లాంటి స్వచ్ఛంద సంస్థలను ప్రోత్సహించాలని వారు విజ్ఞప్తి చేశారు. తెలుగుదేశం ప్రజా ప్రతినిధుల బృందం విజ్ఞప్తిని సానుకూలంగా పరిశీస్తామని వారంలోపు తగిన నిర్ణయం తీసుకుంటామని హోంమంత్రి అమిత్ షా వారికి హామీ ఇచ్చారు. కేంద్ర హోంమంత్రిని కలిసిన వారిలో ఎంపీలు లావు శ్రీ కృష్ణ దేవరాయులు, సాన సతీష్ బాబు, బికె పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, ఎమ్మెల్యేలు కాలవ శ్రీనివాసులు, పరిటాల సునీతమ్మ , అమిలినేని సురేంద్రబాబు, దగ్గుబాటి ప్రసాద్, ఎమ్.ఎస్. రాజు ధర్మవరం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ తదితరులున్నారు.

# ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలకు కొత్త చైతన్యం

**-ఆర్థిక భారమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం**
**- కదిరి ఆర్టీసీ బస్టాండ్ సందర్శించిన ఎమ్మెల్యే కందికుంట,**
**ఆర్టీసీ రీజనల్ చైర్మన్ పూల నాగరాజు**



**కదిరి, మేజర్ న్యూస్:** ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొ న్నారు. ఆగస్టు15న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంద ర్భంగా సోమవారం రాయలసీమ ఆర్టిసి రీజనల్ చైర్మన్ పూల నాగరాజు తో కలిసి ఎమ్మెల్యే కందికుంట కదిరి ఆర్టీసీ బస్టాండ్ ను పరిశీలించి, ఆర్టీసీ ఉద్యోగులతో, ప్రయా ణికులతో మాట్లా డారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ ఎన్ని కల ముందు చంద్ర బాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకంలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న సంద ర్భంగా ఆర్టీసీ ఉద్యో గుల్లో ఆత్మస్థైర్యం నింపి, మానసికంగా సిద్ధం చేసి, ప్రయాణి కులతో సత్సంబం ధాలు ఉండే విధంగా ముందస్తుగా ఆర్టీసీ రీజనల్ చైర్మన్ తో కలిసి బస్టాండ్ లో పర్యటించడం జరిగిం దన్నారు. వచ్చే రోజుల్లో సూపర్ సిక్స్ మించి పథకాలు కూటమి ప్రభుత్వం ప్రవేశపెడుతుందని జగన్ తెలుసుకో వాలన్నారు. జగన్ వ్యతిరేక భావాలు కలిగి ప్రజలను మోసం చేయాలని చూస్తే సహించరన్నారు. జగన్ అధికారంలో పదహా చాటున తిరిగారని, వరదలు వస్తే ఆకాశం నుండి చూసిన జగన్ అధి కారం కోల్పోయాక ఎగేసుకుని ప్రజలకు వెళ్తున్నారన్నారు. చంద్రబాబు అధికా రంలోకి వచ్చాక వర్షా లు సకాలంలో కురుస్తు న్నాయని, అన్నదాత సుఖీభవ రైతులకు సకాలంలో వారి ఖాతా లో నగదు జమ చేశామని, దీంతో రైతుల ముఖంలో ఆనందం కనిపిస్తుం దన్నారు. తల్లికి వందనం పథకం ద్వా రా ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ ఒక్కొక్కరికి 15000 చొప్పున విద్యార్థి తల్లి ఖాతాలో వేసామన్నారు. ఇది కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధని , ఏదైనా పథకం అమలు చేస్తే వందకు వంద శాతం ఫలితాలు వచ్చేలా పథకాలు అమలు చేసేన ఘనత ముఖ్య మంత్రి చంద్రబాబుకే దక్కుతుందన్నారు.అంతకుముందు ఎమ్మెల్యే కందికుంట ప్రయాణికులు, ఆర్టీసీ కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. రైతు బజార్ ఏర్పాటుకు సహకరించండి... రైతులు మండి వ్యాపారులతో, దళా రులతో మోసపో కుండా వారికి గిట్టు బాటు ధర లభించేలా ఆర్టీసీబస్టాండు ప్రాంగణంలోనే రైతు బజారు ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. రైతులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, ఇది గుర్తించి తాను రైతు బజార్ ఏర్పాట్లకు కృషి చేస్తున్నానని, ఇందు లో భాగంగా 206 లో త్వరలో రైతు బజార్లో ఏర్పాటు చేస్తామ న్నారు. బస్టాండు లో కూడా రైతు బజారు ఏర్పాటు చేసేలా సంబంధిత శాఖ మంత్రికి ఇదివరకే ప్రతిపాదనలు పంపామన్నారు. ఎందుకు సహకరిం చాలని ఆర్టీసీ రీజనల్ చైర్మన్ కు, డిపో మేనేజర్ ను కోరడం జరిగిందన్నారు. పదవి అలంకారం కాకూడదని, ఆర్టీసీ డిపోలను సందర్శించి, ఉద్యోగుల కష్టాలను తెలుసుకొని పరిష్కరించేలా కృషి చేస్తున్న ఆర్టీసీ రీజనల్ చైర్మన్ కు ఎమ్మెల్యే కందికుంట అభినం దించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ మైనుద్దీన్ తోపాటు ఆర్టీసీ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.


జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
విడపనకల్లు, వజ్రకరూరు,


# పి జి ఆర్ ఎస్ కు 460 అర్జీలు..

**ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు అందజేసిన**
**సమస్యల అర్జీల పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలి.**
**ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.**



**అనంతపురం : కలెక్టరేట్ మేజర్ న్యూస్..** కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనం నందు సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్)కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల చెప్పే సమస్యలు వింటూ వారి నుంచి అర్జీలను స్వీకరించిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.
ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, యం పి లు,ఎమ్మెల్సీ లు,ఎమ్మెల్యేలు నుంచి మరియు పిజిఆర్ఎస్ లో ప్రజలు అందజేసిన సమస్యల అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కారం చేయుటకు అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో ఎలాంటి అలసత్వం ఉండరాదని సంబంధిత శాఖల కు వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. అర్జీల కు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించి విచారణ చేసి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు సమస్యను పరిష్కరిం చాలన్నారు.పి జి ఆర్ ఎస్ లో వివిధ రకాల సమస్యలకు సంబంధించి 460 అర్జీలు రావడం జరిగింది.

# గూగూడు కుళ్లాయ స్వామి హుండీ దొంగలను గుర్తించండి

**-డిఆర్వో మలోలకు వినతి పత్రం**
**అందజేసిన దళిత సంఘాలు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్** : గూగూడు కుల్లాయి స్వామి హుండి దొంగలను గుర్తించాలని జిల్లా దళిత ప్రజా సంఘాల సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డిఆర్ఓ మలోల కు సోమవారం వినతి పత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా నార్పల మండలం గుగూడు కుళ్లాయి స్వామి సన్నిధానంలో గత నెలలో 8,9 తారీకుల్లో హుండీని మాయం చేయడం జరిగిందని ఇంతవరకు ఈ దొంగతనంపై అధికారులు నిమ్మకు నీరెత్తినటు వ్యవహరించడం సీసీ కెమెరాలు బహిర్గతం చేయకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. ఈ హుండీ దొంగతనంపై అధికారులు వెంటనే స్పందించి హుండీ దొంగలను అరెస్టు చేయాలని డిఆర్ఓకి తెలియజేశారు. డిఆర్ఓ స్పందించి వెంటనే ప్రత్యేక అధికారిని నియమించి హుండీ దొంగతనంలో చర్యలు తీసుకుంటామని ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని ప్రజాసంఘాల నాయకులకి డిఆర్ఓ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే.పి.నారాయణస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న పెద్దన్న,ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య వ్యవస్థాపకులు మద్దులచెరువు మల్లి భారతీయ భీమ్సేన రాష్ట్ర రాష్ట్ర అధ్యక్షులు ఆకలేడు ఓబులేసు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మరూరు చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు దిమ్మగుడి రామంజి, బండమీద పల్లి భాస్కర్,మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ఓబుల్ రాజు,ఎమ్మార్పీఎస్ రాప్తాడు నియోజకవర్గం ఇంచార్జ్ పకీరప్ప, సంజీవులు, సత్యమయ్య, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం హామీలను వెంటనే అమలు చేయాలి..

**.సాకే శైలజనాథ్ ,కేతిరెడ్డి పెద్దారెడ్డి**



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల కేంద్రంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వైకాపా మండల కన్వీనర్ పూల ప్రసాద్ తెలియజేశారు. వైకాపా నాయకులు,కార్యకర్తలు అభిమానుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి శింగనమల సమన్వయకర్త సాకే శైలజనాథ్, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ,మాజీ సమన్వయకర్త వీరాంజనేయులు, సీనియర్ నాయకులు బొమ్మన శ్రీరామిరెడ్డి,తరిమెల వంశీ గోకుల్ రెడ్డి,నార్పల సత్యానారాయన రెడ్డి హాజరయ్యారు.శింగనమలలో1 వార్డు నుంచి 12వ వార్డు వరకు కార్యక్రమం నిర్వహించారు.ప్రతి ఇంటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాన్ని వివరిస్తూ కార్యక్రమాన్ని కొనసాగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ వైకాపా రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏన్నికలలో ఇచ్చిన హామీలను మరియు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.కూటమి ప్రభుత్వం మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చాక హామీలను నెరవేర్చలేక ప్రజలను మోసం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,అభివృద్ధిని గాలికి వదిలేసిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నీలం భాస్కర్, తరిమెల భాస్కర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,లగిశెట్టి రాజు,నవీన్ ,అమర్ ,మనోజ్ ,మునెంద్ర, అమరనాథ్ రెడ్డి,మహిళా నాయకులు బండి లలిత కళ్యాణి, శకుంతలమ్మ,శివమ్మ,సర్పంచులు గుజ్జల వెంకట్రా ముడు,రామాంజనేయులు,నల్లపరెడ్డి,నాగన్న, మైనార్టీ నాయకులు నూర్ మహమ్మద్ ,మర్తాడు అలీభాష, నాయకులు మల్లికార్జున రెడ్డి,నాగవర్దన్ రెడ్డి,అబ్దుల్లా,బోయ నాగ,శరత్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, వీరాంజి, గురుమూర్తి రెడ్డి,జగన్ రెడ్డి,శివపురం వెంక టప్ప, తిరుపతయ్య, రమణారెడ్డి,వెంకట రమణ, గాండ్ల నరసయ్య, వైకాపా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులను కబ్జా చేస్తున్న

# సుమయ, షరీఫ్‌లపై చర్యలు తీసుకోవాలి..

**కొంత మంది కులాల మధ్య చిచ్చుపెట్టడం దుర్మార్గం**
**బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్** అధిక వడ్డీలకు పాల్పడుతూ.. ఆస్తులను కబ్జా చేస్తున్న సుమయ, షరీఫ్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక నాయకులు డిమాండ్ చేశారు. అనంతపురంలోని సాయి నగర్ 5వ క్రాసులో అస్రా కంటి క్లినిక్ భవనం విషయంలో తాకట్టు కోసం తమకు డబ్బులు ఇచ్చి, భవనం ఆస్తి తమదేనని సుమయ, షరీఫ్ అనే భార్యాభర్తలు రాజకీయం చేస్తున్నారని బాధితురాలు భారతి తెలపడంతో సోమవారం నగరంలోని అంబేద్కర్ విగ్రహం నుంచి ఎస్పీ కార్యాలయం వరకు బాధితులతో కలిసి ఐక్యవేదిక నాయకులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఏదైనా సమస్య వచ్చినప్పుడు నాయకులు సమయనం పాటించి.. ఇరుపక్షాల వాదనలు విని న్యాయం వైపు నిలబడాల్సిన బాధ్యత పార్టీ, సంఘాల నాయకులపై ఉంటుందని, అలా కాకుండా అన్నదమ్ముల్లా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాల మధ్య చిచ్చురేపేలా నాయకులు వ్యవహరించడం బాధాకరమని పేర్కొన్నారు. బాధితులకు న్యాయం జరిగేంత వరకు వారికి అండగా నిలవాలని సూచించారు. అనంతరం బాధితురాలు భారతి మీడియాతో మాట్లాడుతూ.. పోలీసులు న్యాయ విచారణ చేస్తున్నారని, తమ మోసపూరిత వ్యవహారం బయటకు వస్తుందనే ఉద్దేశంతో సుమయ, షరీఫ్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రూ.60 లక్షలు డబ్బులు ఇచ్చామని చెప్పిన వారు.. నాలుగు రోజుల వ్యవధిలోనే కోటి 60 లక్షలు ఇచ్చామని ఎలా చెబుతారని ప్రశ్నించారు. జిల్లా ఎస్పీ ఈ విషయంలో ప్రత్యేక విచారణ చేసి తమకు న్యాయం చేయాలని భూ బాధితురాలు భారతి కోరారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భాస్కర్‌బాబు, ఈడిగ సంఘం జిల్లా అధ్యక్షులు సురేంద్ర, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డీకే రామలింగం, ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాసగానపల్లి కుళ్లాయప్ప, ఆది, ఏఐఎస్‌బీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వీ, జీవీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లికార్జున నాయక్, రేణుకాయల్లమ్మ సొసైటీ అధ్యక్షులు నాగేష్ తదితరులు పాల్గొన్నారు.




# సమాజంలో బాధ్యతగా మెలగాలి..

**నిత్య సురభి ట్రస్ట్ చైర్పర్సన్ డాక్టర్ నిర్మల మురళి**





**అనంతపురం విద్య మేజర్ న్యూస్** నేటి సమాజంలో విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరు బాధ్యతగా మెలగాలని నిత్యసు రభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్ పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మలమురళి తెలిపారు. సాయి నగర్ మూడవ క్రాస్ లోని శశికళ లేడీస్ హాస్టల్ లో విద్యార్థినీలకు నిర్మలమురళి అవగాహన సదస్సును ఏర్పాటు చేసి మాట్లాడారు. శశికళ లేడీస్ హాస్టల్ లో చదువుకునే అమ్మాయిలతో పాటు ఉద్యోగం చేసే మహిళలు ఉంటారన్నారు. అలాగే ఆరోగ్య సమస్య నిమిత్తం వారం రోజులు డాక్టర్ పర్యవేక్షణలో ఉండవలసిన మహిళలు కూడా ఇక్కడ సదుపాయం కల్పిస్తూ ఉండటం అభినందనీయం అన్నారు. హాస్టల్ వాతావరణం ప్రశాంతంగా ఉందని, విద్యార్థులకు మహిళలకు ఇక్కడ ఉన్న భవనం అనుకూలంగా ఉందన్నారు. ఇంటి లాంటి భోజనం, వైఫై సదుపాయం బాగున్నాయని కొనియాడారు. విద్యార్థులు సమాజంలో ఒడిదుడుకుల విషయంలో జాగ్రత్తలు పాటించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. తాము ఎక్కడ ఉండి చదువుకుంటున్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. కార్యక్రమంలో హాస్టల్ నిర్వాహకురాలు లక్ష్మీ, సువర్ణ, కావ్య, సుమిత్ర, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# ఐచర్ వాహనం ద్విచక్ర వాహనం ఢీ, ఒకరికి తీవ్ర గాయాలు



**అగళి మేజర్ న్యూస్ :** అగళి జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో రామనపల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం ఉదయం వర్షం పడుతున్న సమయంలో అగళి నుంచి వైఎస్ఆర్సిపి నాయకుడు రామనపల్లి గ్రామ నివాసి రాజశేఖర్ మరోకరితో కలసి తన ద్విచక్ర వాహనంలో రామనపల్లికి వెళు తుండగా జాతీయ రహదారి అగళి సర్కిల్ వద్ద హైదరాబాదు నుంచి తుమకూరుకు సంతూర్ సోప్ లోడుతో వెళ్లుతున్న ఐచర్ వాహనం ఢీ కొట్టింది. దీంతో రాజశేఖర్ తలకు గాయాలై స్పృహ తప్పి కింద పడిపోయాడు. స్థానికులు వెంటనే క్షతగాత్రుడు రాజశేఖర్ ను పలువురు అక్కడే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరిశీలించి ప్రథమ చికిత్స అందించి మెరుగైన వైద్యాచికిత్సల కోసం శిర కు తీసుకెళ్లాలని రెఫర్ చేశారు. వెంటనే కారులో రాజశేఖర్ ను కుటుంబ సభ్యులు శిర లో ని రఘు ఆస్పత్రికి తీసుకెళ్లారు. అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు తెలిసింది.

# బంగారం దుకాణంలో చోరీ చేసిన దొంగలు.

**4 బంగారు ఉంగరాల చోరీ.**
**బాధితుల ఫిర్యాదు.**
**పూర్తి విచారణ చేస్తున్న వన్ టౌన్ పోలీస్ లు.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** అనంతపురం నగరంలోని పాతూరులోబీరప్ప గుడి సమీపంలో కొందరు దొంగలుబంగారం కావాలని షాప్ వద్దకు వచ్చారు.మొదట వీడియోస్ ఫుల్ కావాలని గొలుసులు కావాలని ఉంగరాలు కావాలని కన్ఫ్యూజ్ చేశారు. అన్ని కావాలని గాబరా పడేలా చేశారు. వాళ్లు ఏమరపాటుగా ఉన్న, సమయంలో, పక్కా ,ప్లాన్ వేసి 4 ఉంగరాలను దొంగలించారు, తర్వాత ఆభరణాలు తూకం వేసుకుంటే, తూకాల్లో, తేడా రావడంతో, బంగారం ఉంగరాలను లెక్కించారు,4 ఉంగరాలు పోయాయని, నిర్ధారణ కావడంతో పోలీస్ లను, ఆశ్రయించారు. పోలీసులు పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్టు సమాచారం.

# భగవంతుడికి సమస్త ప్రాణులు ఒక్కటే..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** భగవంతుడు సమస్త జీవకోటీ పైన ఒకటే దృష్టిని కలిగి ఉంటారని బ్రహ్మశ్రీ ఇంద్ర గంటి సత్య కిషోర్ శాస్త్రి అనుగ్రహ భాషణం చేశారు. రెవెన్యూ కాలనీలోని శ్రీ రామాలయంలో శ్రీమద్భాగవత సప్తాహములో రెండవ రోజు శ్రీకృష్ణ మహావిష్ణువు యొక్క లీలలను వివరించారు. కూర్మావతారంలో రాక్షసలు ఏ విధంగా సంహరించారో చక్కగా వివరించారు. ప్రవచనానంతరం మహా మంగళారతి ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో అర్చకులు భారత్ స్వామి,శివ స్వామి, కమిటీ సెక్రటరీ ఎం రాజ శేఖర రెడ్డి, సెక్రటరీ, సి. కృష్ణ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ స్థలాన్ని లులూ షాపింగ్ మాల్‌కు కేటాయిస్తే

# ఆందోళన ఉధృతం చేస్తాం..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: విజయవాడ నగరం నడిబొడ్డున ఉన్న ఏపీఎస్ ఆర్టీసీ గవర్నర్ పేట 1%ఎ%2 డిపోలు మరియు పాత బస్టాండుకు సంబంధించిన 4.15 ఎకరాల స్థలంను లులూ షాపింగ్ మాల్ కు కేటాయిస్తే ఆందోళనలు ఉధృతం చేస్తామని ఎంప్లాయిస్ యూనియన్ శ్రీ సత్యసాయి జిల్లా ప్రతినిధులు పేర్కొన్నారు. దాదాపు 400 కోట్ల విలువైన స్థలాన్ని లులూ షాపింగ్ మాల్ కు కట్టబెట్టడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, రెండు డిపోలలో కల 200 బస్సులను, 1100 మంది ఉద్యోగులను ప్రజలకు దూరం చేస్తూ బడా పారిశ్రామికవేత్తలకు జీవో ఎంఎస్ నెంబర్ 137 ద్వారా కట్టబెట్టడానికి విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రంలో సోమవారం ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున రెడ్డి, నబీ రసూల్, జిల్లా అధ్యక్షులు జివిపి రావు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రమణప్ప తో పాటు నాయకులు శంకరప్ప, ఆదినారాయణ, రుక్మిణి, హనుమాన్ నాయక్ లు డిమాండ్ చేశారు. ప్రభుత్వం లులూ షాపింగ్ మాల్ ను నగర శివారు ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, అలా కాకుండా నగర నడిబొడ్డున ప్రజలకు అందుబాటులో ఉన్న ఆర్టీసీ స్థలాన్ని వారికి కట్టబెట్టడానికి ప్రయత్నించడం సరైనది కాదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ఉద్యోగులందరితోపాటు ఆర్టీసీ ఉద్యోగులు సైతం కృషి చేశారని, అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిన ఉద్యోగులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజా రవాణా సంస్థ అయిన ఆర్టీసీని కాపాడుకోవడానికి రాష్ట్ర నాయకత్వం నుండి ఏ పోరాటాలకు పిలుపునిచ్చిన సిద్ధంగా ఉంటామన్నారు.

## గొడవ పై కేసు నమోదు



కొత్తచెరువు, మేజర్ న్యూస్: కొత్తచెరువు మండలంలోని తలమర్ల గ్రామానికి చెందిన హనుమన్న గారి పార్వతమ్మ, (65) భర్త లేట్ హెచ్.ఓబి రెడ్డి, ను, ఆమె కోడలు శ్రీలేఖ లను వారి పక్కింటి వ్యక్తి అయినా రామ్మోహన్ రెడ్డి కాలవలో ముళ్లకంపను తీసే విషయంలో గొడవ పెట్టుకుని ఫిర్యాదుని కాళ్లు చేతులతో కొట్టి మూగ గాయాలు చేసి ఆమెను, కోడలని ఇరువురి నీ నానా దుర్భసలాడినాదని పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు కొత్తచెరువు సీఐ జి మారుతి శంకర్ తెలిపారు.

## బిజెపి శరత్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడువార్త రమణ ఘనం గా సన్మానించారు అమ్ముదుగూరు మండల పరిధిలోని స్థానిక శ్రీ చౌడేశ్వరి ఆలయంలో సోమవారం మండలంలోని ఏపీయూడబ్ల్యూజే మండల పాత్రికేయుడిగా గత 15 సంవత్సరాల నుండి పాత్రికేయుల మన్ననలను పొంది మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు,ఈ విషయం తెలుసుకున్న బిజెపి కిషన్ మోర్చా ఆర్గానిక్ సేల్ స్టేట్ కన్వీనర్ చింత శరత్ కుమార్ రెడ్డి సోమవారం స్థానిక శ్రీ చౌడేశ్వరి దేవస్థానం వద్ద మండల అధ్యక్షుడు రమణాకి పాత్రికేయుల ఆధ్వర్యంలో శాలువా కప్పి పులహారాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రమణ మాట్లాడుతూ ముచ్చట గా మూడోసారి మండల అధ్యక్షుడు గా ఎన్ని కావడం నాకు చాలా సంతోషం గ ఉంది అన్నారు.మండలంలోని వివిధ దిన పత్రికలలో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలు పరిష్కారం అయ్యేలా ఎప్పటికప్పుడు కృషి చేస్తా అన్నారు. ముఖ్యంగా మండలంలోని పాత్రికేయులు ఎదుర్కొంటున్న ఇళ్ల పట్టాలు పక్క ఇల్లు మంజూరు ఉచిత విద్య ఆరోగ్య భీమా పెన్షన్ తదితర సమస్యలపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతానన్నారు. తనను సన్మానించిన శరత్ కుమార్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు %అ%తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేపీ మండల మాజీ అధ్యక్షులు ఐ సురేంద్ర రెడ్డి,బీజేపీ మాజీ మండల అధ్యక్షులు గంగులప్ప,గంగాదర్,వై గంగు లప్ప రమేష్, హనుమంతు, రవిచంద్ర, శ్రీనివాసులు, లక్ష్మీపతి, సోము, రామకృష్ణ, దొడ్డప్ప సూరిబాబు ఉత్తన్నా పాల్గొన్నారు.

## ఆవేశాన్ని అదుపు చేయగలిగే మంత్రం ప్రాణాయామం.

### ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ఆఫ్ ఇండియా నేషనల్ సీనియర్ సెక్రటరీ డాక్టర్ భాస్కర్ నాయుడు.



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా, పెనుకొండ సబ్ జైలర్ హుస్సేన్ గారి ఆధ్వర్యంలో ఖైదీలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్ని అనర్థాలకు మూలం శక్తి లేకపోవడం వల్ల ఎనర్జీ లెవెల్స్ లేకపోవడం వల్ల తప్పు నిర్ణయాలు తీసుకొని ఆవేశంతో చెయ్యరాని పనులు చేసి జైలు జీవితాన్ని గడుపుతున్నారు. అలా కాకుండా ఇక్కడ మీకున్న సమయాన్ని ఎక్కువసేపు ప్రాణాయామం చేసి ప్రకృతి శక్తులను మీరు పొందినట్లయితే ఇక్కడ మీకు కష్టం బాధ కలగకపోవడమే కాకుండా బుద్ధి వికాసం చెంది జ్ఞానోదయం కూడా అవుతుందని వారు తెలియజేశారు. అక్కడి ఖైదీలతో యోగ ప్రనాయమం, చేయించి నేర్పించడమైనది ఇలా చేసుకుంటే ఇక్కడ మీకు ఆనందం దొరుకుతుందని తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నేషనల్ కౌన్సిల్ మెంబర్ హరిలాల్ నాయక్ కిరణ్ నాయక్ పాల్గొన్నారు.



### ప్రవేశ ద్వారం ( గేటు )

## అందుబాటులోకి తేవాలని వినతి

### ఏబీవీపీ, టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల డిమాండ్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఎస్ కె ప్రభుత్వ ఉన్నత పాఠశాలతో పాటు బాలురు, బాలికల జూనియర్ కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం క్రీడా మైదానం నుంచి ప్రత్యామ్నాయంగా మరో ప్రవేశద్వారాన్ని (గేటు) అందుబాటులోకి తేవాలని ఏబీవీపీ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రాజశేఖర్, ప్యారం భరత్, ఏ నిఖిల్ తేజ్ డిమాండ్ చేశారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సంబంధిత వినతి పత్రాన్ని విద్యార్థి నాయకులు తహసీల్దార్ ఎస్ మహబూబ్ బాషాకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల వెనకవైపు ఉన్న అంబేద్కర్ కాలనీ, ఇందిరానగర్, పదవ వార్డు, తదితర కాలనీల నుంచి ప్రధాన మార్గం నుంచి విద్యాలయాలకు రాకపోకలు సాగించడం కష్టతరంగా ఉందని గుర్తు చేశారు. విద్యార్థుల రాకపోకలకు గతంలో కళాశాల వెనుక క్రీడా మైదానం నుంచి ప్రవేశం ఉండేదని, ప్రస్తుతం అది అందుబాటులో లేకపోవడం వారికి ఇబ్బందిగా మారిందన్నారు. ఉన్నత పాఠశాల, కళాశాలలోకి వచ్చి పోవాలంటే మార్కెట్, గడియార స్తంభం మీదుగా క్రీడా మైదానాన్ని చుట్టి రావాల్సిన పరిస్థితి నెలకొందని గుర్తు చేశారు. రహదారి తీవ్రమైన రద్దీ ఉండడంతో విద్యార్థిని విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతమన్నారు. గతంలో ఉన్న ప్రవేశం మార్గాన్ని అందుబాటులోకి తేవాలని విద్యార్థి నాయకులు తహసీల్దార్ ఎస్ మహబూబ్ బాషాకు విన్నవించారు. సమస్యను పాఠశాల హెచ్ఎం, కళాశాలలో ప్రిన్సిపల్ ల దృష్టికి తీసుకెళ్లి విద్యార్థిని, విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ, టిఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న మరియు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రామారావు ఆధ్వర్యంలో మండల సాధారణ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు మరియు అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని ఎంపీడీవో రామారావు ఓ ప్రకటనలో తెలిపారు.

# మా పంచాయతీల అభివృద్ధికి సహకరించండి

### నార్పల తహసిల్దార్ కి సర్పంచుల విన్నపం



సింగనమల పీసీ ఇంచార్జ్, మేజర్ న్యూస్ : గ్రామ పంచాయతీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులను గ్రామపంచాయతీలకు జమ చేయుట, సర్పంచుల గౌరవ వేతనాన్ని సకాలం చెల్లించేలా చర్యలు తీసుకుని పంచాయతీల అభివృద్ధికి కృషి చేయాలని పలువురు పంచాయతీ సర్పంచులు సోమవారం తహసిల్దార్ కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు తహసిల్దార్ తో మాట్లాడుతూ ... అనంతపురం జిల్లా నార్పల మండలం నందు 17 గ్రామ పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం, సాధారణ నిధులు రాలేదనీ గ్రామపంచాయతీలలో చాలా సమస్యలు నెలకొని ఉన్నాయనీ, ఇవన్నీ తీర్చాలంటే నిధులు అవసరం ఉందన్నారు. ఎండాకాలంలో నీటి సమస్యలు ఉన్నచోట సర్పంచులు తమ సొంత నిధులు రూ,లక్షల రూపాయలు వెచ్చించి సమస్యలను తీర్చే వారన్నారు. అంతేకాక ప్రస్తుతం వర్షాకాలం కనుక పారిశుద్ధ్యం, దోమల నివారణకు అయ్యే ఖర్చులతో కూడుకున్న పని కావున గ్రామ పంచాయతీల సమస్యలు పరిష్కారం కావాలంటే నిధులే విడుదలే ప్రత్యామ్నాయమన్నారు . త్రాగునీరు, పారిశుద్ధ్యం, వీధిలైట్లు, క్లాప్ మిత్రుల యొక్క వేతనాలు చెల్లింపులు ఈ సమస్యల పరిష్కారం అంతా నిధుల విడుదలపైనే ఆధారపడి ఉందని, గ్రామపంచాయతీలకు రావలసిన 15వ ఆర్థిక సంఘం నిధులు, సాధారణ నిధులు, సర్పంచు యొక్క గౌరవ వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు సాకే రామాంజనేయులు కుల్లాయి రెడ్డి కుల్లాయప్ప నాగన్న మరియు నాగార్జున రాము మన్నిల శివయ్య గూగూడు శివయ్య పాల్గొన్నారు.

## ఆర్డిటికే ఎఫ్ సి ఆర్ మంజూరు చేయాలి – ఆర్డిటి అభిమాన సంఘం



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం నందు సోమవారం ఆర్డిటి అభిమాన సంఘం సభ్యుల ఆధ్వర్యంలో ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ మంజూరు చేయాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఆర్డిటి సహకారంతో బడుగు బలహీన వర్గాల వారు విద్యార్థులు విద్యావంతులై ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడ్డారని, ఇప్పటికీ ఎంతోమంది విద్యార్థులు ఆర్డిటి సహకారంతో ఉన్నత విద్యాభ్యాసం నిర్వహిస్తున్నారని, అలాంటి ఆర్డిటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ మంజూరు చేసి ఆర్డిటి సేవలను పూర్వపు యధాస్థితిని తీసుకుని వచ్చేలా చర్యలు తీసుకొని సమాజాభివృద్ధికి తనవంతు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిటి అభిమాన సంఘం సభ్యులు నరసింహులు, పందు శ్రీరాములు, సూర్యుడు కంబగిరి రాముడు తదితరులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన కమిటీ

### సింగల్ విండో ప్రెసిడెంట్ గా కుండా వెంకటరమణ

### డైరెక్టర్లుగా అల్లుగుంటి గంగులప్ప, అంజనప్ప

**నల్లచెరువు మేజర్ న్యూస్** : నల్లచెరువు వ్యవసాయ సహకార సంఘం నూతన అధ్యక్షునిగా కుండ వెంకటరమణ ఎన్నికయ్యారు. సోమవారం ఉదయం కార్యాలయం యందు చైర్మన్ కుండావెంకటరమణ.డైరెక్టర్లు గంగులప్ప అంజనప్పలు బాధ్యతలు స్వీకరించారు. సింగల్ విండో ప్రెసిడెంట్ కుండా వెంకటరమణ మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు అన్నారు. రైతన్నలకు అందుబాటులో ఉంటూ వారి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ సొసైటీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. నూతన కమిటీకి పలువురు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ జడ్పిటిసిలు నాగభూషణ్ నాయుడు. అబ్దుల్ ఖాదర్. సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు. ప్రసాద్ నాయుడు. సతీష్ చౌదరి.కమ్మల శ్రీనివాసులు.నాసు నర్సింహులు.కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజులుగా 15 గ్రామాలకు విద్యుత్ సరఫరా బంద్.

**ముదిగుబ్బ మేజర్ న్యూస్.** మండల పరిధిలోని మల్లేపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోగల సుమారు 15 గ్రామాలకు శనివారం నుండి విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మల్లేపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని మల్లేపల్లి. తప్పేంటి వారి పల్లి. కొండగట్టుపల్లి. ఒడ్డు కింద తండా పంచాయతీ పరిధిలోని తిమ్మాయనిపాలెం, బసిరెడ్డిపల్లి, ఇరికిరెడ్డిపల్లి, ఆకుతోటపల్లి, ఆకుతోటపల్లి తండా, గుట్ట కింద పల్లి, యంగన్న గారి పల్లి, దిగువపల్లి, రామిరెడ్డిపల్లి, మల్లేపల్లి, సిరగారిపల్లి, తప్పెటివారి పల్లి, పైపేడు, పెద్దన్నవారిపల్లి, మద్దన్నగారిపల్లి, ఒడ్డు కింద తండా, చించుగారి పల్లి తండాలలో శనివారం తెల్లవారుజాము నుండి సోమవారం వరకు నిరంతర విద్యుత్ సరఫరా ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురి అయినట్లు గ్రామస్తులు తెలిపారు, మల్లేపల్లి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు సాంకేతిక కారణాలు, బ్రేక్ డౌన్, కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడ్డాయని తమ కందిన సమాచారం మేరకు సోమవారం తమ సిబ్బందితో కలిసి క్షేత్రస్థాయిలో మరమ్మత్తులు చేపట్టడం జరిగిందని, సోమవారం రాత్రికి అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా అందేలా చర్యలు చేపట్టడం జరిగిందని ఏఈ శివతేజ తెలిపారు, కాగా కుటాగుల్ల విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని పలు ఫీడర్లలో శనివారం నాడు చేపట్టిన మరమ్మత్తులు, నవీకరణ, విద్యుత్తు లైన్లో మార్పు కారణంగా శనివారం ఉదయం నుండి సాయంకాలం వరకు, ముదిగుబ్బ, తదితర మండలాల పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపియడం జరిగిందని, శనివారం సాయంకాలనికి విద్యుత్ సరఫరా పునరుద్ధరించినట్లు ఆయన తెలిపారు, సాంకేతిక కారణాల వలన మల్లేపల్లి విద్యుత్ స్టేషన్లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడుతున్నాయని ఆయన తెలిపారు.

## యాడికి పంచాయతీపై వివిధ సమస్యల గురించి ఫిర్యాదు



**యాడికి, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని యాడికి గ్రామపంచాయతీకి సంబంధించి నిధులు దుర్వినియోగం, జంతువుల క్రయవిక్రయాల మార్కెట్లకు సంబంధించి పంచాయతీకి రావాల్సిన ఆదాయం గండి కొడుతూ కొంతమంది స్వార్థపరులు జేబులు నింపుకుంటున్న వైనం, తదితర సమస్యలపై అనంతపురం కలెక్టర్ కార్యాలయం నందు ఉన్నతాధికారులకు సిపిఐ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ యాడికి గ్రామ పంచాయతీ నందు దాదాపు 50 లక్షల రూపాయలను నిధులు దుర్వినియోగం చేశారని వేలాదిగా ఉన్న కుటుంబాలకు నెలకు ఒకసారి మాత్రమే వాహనాల ద్వారా చెత్త తీసుకు వెళ్తున్నారని, అయితే వింతగా కొద్దిమంది స్వార్థంగా ఆలోచించి ఈ వేతనాలు తమ సొంత జేబులు నింపుకునేందుకు మాత్రమే చేస్తున్న కూడా సంబంధిత అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు ప్రవర్తిస్తున్నారని, ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకొని నిధులు దుర్వినియోగంపై విచారించి, నిధులు దుర్వినియోగం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే ఆనవాయితీ ప్రకారం జంతు క్రయవిక్రయాలపై గ్రామపంచాయతీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని తదితర సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వడ్డే రాముడు, నబీరసూల్, శివశంకర్, బండారు రాఘవ, తదితరులు పాల్గొన్నారు.






## అప్రజాస్వామిక నిర్ణయాలను వెనక్కు తీసుకోవాలి

**అనంతపురం, మేజర్ న్యూస్** : పాఠశాలల్లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని, విద్య యొక్క స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలి స్థానిక టవర్ క్లాక్ ఏ ఐ డీ ఎస్ ఓ ఆధ్వర్యంలో పాఠశాల విద్యాశాఖ తీసుకొచ్చిన అప్రజాస్వామిక ఉత్తర్వులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. తదనంతరం రాష్ట్ర అధ్యక్షుల వి. హరిష్ కుమార్ రెడ్డి చేత ఉత్తర్వులను కాల్చడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని కి నగర అధ్యక్షులు చరణ్ రాజ్ అధ్యక్షత వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఏ ఐ డీ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి ఈ మహేష్ హాజరై ప్రసంగిస్తూ నేడు పాఠశాల విద్యాశాఖ కొత్తగా తీసుకొచ్చిన ఉత్తర్వులు లో భాగంగా కేవలం పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు మినహా ఎవరిని అనుమతించరాదని అందులో పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు ద్వారా అప్రజాస్వామికంగా నిర్ణయాలను రుద్దుతూ విద్య యొక్క స్వయం ప్రతిపత్తిని దెబ్బతీయడం ఒకటైతే. మరొకటి విద్యారంగ, విద్యార్థుల సమస్యలపైన పోరాడే విద్యార్థి సంఘాలను అనుమతించకుండా, పాఠశాలల్లో వచ్చే సమస్యలను నొక్కి పెట్టే ప్రయత్నము. ఇలా చేయడం ద్వారా విద్యార్థుల తరపున నిలబడి పోరాడే గొంతుకను లేకుండా చేయడము. తద్వారా సమస్యలను ప్రశ్నించే హక్కును విద్యార్థులకు దూరం చేసే కుట్ర. ఇది ప్రజాస్వామ్య హక్కులను హరించడమే. అంతోకొంత కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీ, అరాచకాలను ప్రశ్నించే అవకాశం ఉంది. ఇప్పుడు ఈ ఉత్తర్వులుతో వాస్తవాలు కప్పిపుచ్చడానికి కార్పొరేట్ విద్యాసంస్థలకు ఒక ఆయుధం ఇచ్చినట్టుకనిపిస్తోంది. కాబట్టి విద్యార్థులకు అన్యాయం చేకూర్చే ఈ ఉత్తర్వులను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. వాస్తవానికి నేడు విలీనం పేరుతో వేలకు పైగా ప్రాథమిక పాఠశాలలు మూత పడుతున్నాయి. ఏకఉపాధ్యాయ పాఠశాలలు, సరైన సౌకర్యాలు లేని పాఠశాలలు వేలల్లో ఉన్నాయి. ఎన్నో సంవత్సరాలుగా మరమ్మతులు చేయకపోవడంతో కొన్ని పాఠశాలలు కూలిపోయే పరిస్థితికి వచ్చాయి. అధ్యాపక సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ప్రభుత్వ విద్యాసంస్థల్లో సరైన సౌకర్యాలు ఉండవు, అధ్యాపకులు ఉండరు, చదువు సరిగా రాదు అనే భావన అందరిలో ఏర్పడింది. మరో ప్రక్క, రోజురోజుకు వేలాదిమంది విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన కార్పొరేట్ విద్యాసంస్థల తప్పుడు బోధనా పద్ధతులుతో కేవలం మార్కులు, ర్యాంకులు సాధన కోసం విద్యార్థులను, వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నప్పటికీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య పటిష్టంగా లేని కారణంగానే ఈరోజు తల్లిదండ్రులు తమ పిల్లలను ఆస్తులు అమ్మి మరీ, అప్పు చేసి మరీ చదివిస్తున్నారు. కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీకి బలైపోతున్నారు. ఇన్ని సమస్యలు ఉండగా, రోజురోజుకు పెరుగుతున్న ఈ సమస్యలకు పరిష్కారం చూపకుండా, సమస్యల పైన ప్రభుత్వం పట్ల నిరసన పెరుగుతున్న ఈ పరిస్థితుల్లో కేవలం ఈరోజు ఈ ఉత్తర్వులను ఉపయోగించి భవిష్యత్తులో లోపల ఉన్న సమస్యలను బయటకు తెలియకుండా కప్పిపుచ్చడానికి ప్రయత్నం చేస్తోంది. ఇలాంటి నిర్ణయాలను రుద్దుతూ విద్య యొక్క స్వయం ప్రతిపత్తిని కాలరాస్తున్నారు. కేవలం ప్రభుత్వం విద్యకు బడ్జెట్ కేటాయించి, దాని నిర్వహణ బాధ్యత వహించాలి. విద్యకు సంబంధించి ఏ నిర్ణయం అయినా ప్రజాస్వామ్య పద్ధతిలో విద్యకు సంబంధించిన వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు వెళ్లాలి. ఉత్తర్వుల పేరుతో ప్రభుత్వం చేస్తోన్న అన్యాయాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకించాలని అలాగే విద్యను ప్రేమించే ప్రతీ ఒక్కరూ ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా, ఐక్యంగా పోరాడాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సురేష్, అభిలాష్, త్రినాధ్, చరణ్ తేజ్, సంతోష్, పూజిత, మల్లేష్ పాల్గొన్నారు.




## ముచ్చటగా.. వేసిన రోజే తెగిపోయిన రహదారి..



**ముదిగుబ్బ మేజర్ న్యూస్** : పనిమంతుడు పందిరి వేస్తే చిటికెల శబ్దానికే కూలిపోయినట్లు, తెగిన రహదారిని మరమత్తు చేయగా ఒక్క పూటకి తెగిపోయి, అధికారుల నిర్వాకానికి సాక్ష్యంగా నిలిచింది. మండల పరిధిలోని గంగిరెడ్డిపల్లి కొడవండ్లపల్లి గ్రామాల మధ్య గతంలో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన బ్రిడ్జి దెబ్బ తినడంతో, ప్రజల సౌకర్యార్థం, రాకపోకల కోసం, తాత్కాలిక బైపాస్ రహదారిని ఏర్పాటు చేయడం జరిగింది, శుక్ర శనివారాలు కురిసిన వర్షాల ధాటికి తాత్కాల్సిందిగా నిర్మించింది రహదారి వరద ఉధృతికి కొట్టుకుపోవడం జరిగింది. వీటిని గమనించిన అధికారులు కాంట్రాక్టర్ ప్రజా ప్రతినిధుల ఒత్తిడి మేరకు ఆదివారం తాత్కాలికంగా మరమ్మత్తు చేసి, రహదారిని పునర్నిర్మించగా, ఆదివారం రాత్రి కురిసిన వానల ధాటికి వచ్చిన నీటి ఉధృతికి ఒక్కపూటలోని వేసిన మోరి, రహదారి కొట్టుకొని పోయాయి. తద్వారా సుమారు 20 గ్రామాల ప్రజలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడింది, ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారి మోరి నిర్మాణం పటిష్టంగా చేపట్టకపోవడంతో కొట్టుకొని పోయిందని చుట్టుపక్కల గ్రామస్తులు తెలిపారు, వరద ఉధృతిని గుర్తించక కేవలం ఒక పైపు ఏర్పాటు చేసి మోరి. రహదారి నిర్మించారని పర్యవేక్షించాల్సిన అధికారులు నిర్లక్ష్యం కారణంగా వేసినంత సమయం కూడా మోడీ నిలవలేకపోవడం పట్ల పలువురు గ్రామస్తులు ఆశ్చర్యం, ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత కాంట్రాక్టర్, అధికారులు శ్రద్ధ వహించి నాలుగు కాలాలపాటు నిలిచేలా నిర్మాణాలు చేపట్టాలని ప్రజలు తెలిపారు.



## నేడు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

### జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ పోస్టర్లు విడుదల

**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నులి పురుగుల మూలంగా పిల్లలు అనేక రుగ్మతుల బారిన పడి, వీటివల్ల శారీరక, మానసిక ఎదుగుదల క్షీణిస్తుందని డిప్యూటీ ఎంపీడీవో సతీష్ కుమార్, ఎంఈఓ హెచ్. ఈశ్వరప్ప, ఏవో శంకర్ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో వైద్య ఆరోగ్య సిబ్బందితో కలిసి వారు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. నేడు ( మంగళవారం ) మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ ఉంటుందన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం విద్యార్థుల్లో నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ 400ఎంజి మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. చివరి రోజు ఆగస్టు 20వ తేదీ మ్యాప్ – అప్ డే రోజున మాత్రలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. నులిపురుగులతో విద్యార్థుల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగిస్తుందన్నారు. అంతేకాకుండా బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలతో విద్యార్థుల హాజరు శాతం తగ్గిపోతుందని తెలిపారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలలకు పంపి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ యుగంధర్, పట్టణ ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్, అర్చన, సుమలత, లక్ష్మి, అరుణ, జయలక్ష్మి, సి హెచ్ ఓ లు మమత, శమంతకమణి, సులోచన, సాజిదా తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కాలనీకి తాగునీటినీ సరఫరా చేయండి - ఎస్సీ కాలనీవాసులు

**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధి చందన లక్ష్యం పల్లి గ్రామం ఎస్సీ కాలనీకు త్రాగనీరు సరఫరా చేయాలని పలుమార్లు ఎంపీడీవో కార్యదర్శులకు వినతిపత్రం సమర్పించుకున్న కూడా తమ సమస్యలను పరిష్కరించలేదని కాలనీవాసులు విలేకరుల ముందు తమ సమస్యను తెలుపుకున్నారు. చందన లక్ష్మి పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీ ఎత్తు ప్రదేశంలో ఉన్నదని అయితే గ్రామంలోని పంచాయతీకి సంబంధించిన మోటారు బావులలోని నీటిని ఎప్పటికప్పుడు వారి వారి కుళాయిలకు సరఫరా చేసుకుంటారని అయితే తమ కాలనీ ఎత్తు ప్రదేశంలో ఉన్నందున ఆ నీరు తమకు సరఫరా కావడంలేదని వాపోయారు. అలా కాకుండా గ్రామపంచాయతీకి సంబంధించిన ఓవర్ హెడ్ ట్యాంక్ నకు త్రాగునీటిని మోటారుల సహాయంతో నింపి అనంతరం వాటిని గ్రామానికి పంపిణీ చేస్తే తమ కాలనీకి కూడా త్రాగునీరు సరఫరా అవుతుందని, తద్వారా త్రాగునీటి సమస్య తీరుతుందని ఎస్సీ కాలనీ వాసులు తెలిపారు.
ఇప్పటికైనా అధికారులు సమస్యను సానుకూలంగా స్పందించి ఈ సమస్యను పరిష్కరిస్తారని ఆశిద్దాం.

## ఆర్డిటి ఎఫ్ఆర్సిఎ రెన్యువల్ కోసం రోడ్డెక్కిన ప్రజలు




**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పేదప్రజల కల్పతరువు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్ఆర్సిఏ రెన్యువల్ కోసం మండల కేంద్రమైన కుందుర్పిలో అనేకమంది ప్రజలు రోడ్డుఎక్కారు. అనేక సంవత్సరాలుగా అనంతపురం జిల్లా పేదప్రజలకు దీవుడీలా విచ్చేసిన ఫాదర్ ఫెర్రర్ ఆర్డిటి సంస్థ ఏర్పాటుచేసి విద్య, వైద్యం, ఉపాధి, ఆర్థిక చేయూతను అందిస్తూ లక్షలాది మంది ప్రజలకు కూడు, గూడు అందించే క్రమంలో పేదప్రజలకు కనిపించే దేవుడిలా ఫాదర్ ఫెర్రర్ అండగా నిలబడ్డాడు. ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ద్వారా మహిళలకు అక్షరాస్యతతో పాటు అనేక రకాలుగా ప్రయోజనాలను కల్పిస్తూ ఒకరికొకరు సేవా భావంతో మెలగాలన్న ప్రధాన సూత్రాన్ని ప్రజల్లోకి చేరవేస్తూ అండగా నిలబడిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థకు ఎఫ్ఆర్సిఏ రెన్యువల్ తక్షణమే ఇవ్వాలంటూ సేవ్ ఆర్డిటి జేఏసీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు వందలాది మంది ప్రజలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక మంది సభ్యులు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థను రక్షించుకొంటేనే పేద ప్రజలకు మనిగడ కొనసాగుతుందని ఈ విషయంలో అందరం కలిసికట్టుగా ఐక్యతతో పోరాడి ఎఫ్ఆర్సిఏ రెన్యువల్ ను పునరుద్ధించేలా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు అనేకమంది జేఏసీ కమిటీ సభ్యులు వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు.







# దండాకోరు దగా ప్రభుత్వం

### బాబు మోసాలపై మైనార్టీలను చైతన్య పరుస్తాము

### వైయస్ఆర్సీపీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు మొఘల్ సైపుల్లా

**అనంతపురం,మేజర్ న్యూస్:** బూటకపు హామీలతో గద్దెనెక్కిన దండాకోరు దగా ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టెలా బాబు మోసాలపై మైనార్టీలను చైతన్య పరుస్తూ వైయస్సార్ సిపి పార్టీని బలోపేతం చేస్తామని వైకాపా జిల్లా మైనారిటీ అధ్యక్షుడు మొఘల్ సైపుల్లా తన అభిప్రాయం వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను మైనారిటీలకు తెలియచేద్దామని మైనార్టీ నేతలకు రాష్ట్ర నాయకులు సూచించారు. వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్ భాషా అధ్యక్షతన 'మైనారిటీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు , జిల్లా అధ్యక్షులు , జోనల్ ఇంఛార్జి లతో సమీక్షా సమావేశంను పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు.
ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనుబంధ విభాగాల ఇంచార్జి ఆలూరు సాంబ శివా రెడ్డి ,మైనారిటీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అబ్దుల్ హఫీజ్ ఖాన్ అనంతపురం జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షుడు మొఘల్ సైఫుల్లా లు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర నేతలు మాట్లాడుతూ పార్టీ కమిటీలను త్వరగా పూర్తి చేయాలనీ ,ముస్లిం మైనారిటీ ల అబివృదికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో చేసిన కృషిని, వైసిపితోనే మైనార్టీల సంక్షేమం సాధ్యమనే విషయాలను ముస్లిం మైనారిటీలలోకి విస్తృతంగా తీసుకెళ్లి వారిని చైతన్య పరచాలని సూచించారు.






# బాబు ష్యూరిటీ మోసానికి గ్యారంటీ

### వైఎస్ఆర్సిపి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** "బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ" కార్యక్రమం సోమవారం రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలంలో నిర్వహించిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయల్లో విశేష చర్చకు కారణమైన అంశం ఈవీఎంలతో గెలిచి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలను మోసం చేస్తూ, వాగ్దానాలు అమలు చేయకుండా దారుణ పాలన సాగిస్తోందని విమర్శించారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీతో కూటమి ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతుందని, ఈ మోసాలను ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు వివరించే కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఆత్మకూరు, అనంతపూర్ రూరల్ మండలానికి పీఏబిఆర్ ద్వారా 90 కోట్లతో పైప్‌లైన్ పనులు వైస్సార్సీపీ హయాంలో 80 శాతం పూర్తి అయినా, మిగతా 20 శాతం ఎందుకు పూర్తి చేయలేకపోతున్నారో ప్రశ్నించారు. హంద్రీనీవా కాలువకు లైనింగ్ వేసి రైతులను అన్యాయానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. వైయస్సార్ హయాంలో కూలీలు రైతులుగా మారితే, చంద్రబాబు %-% సునీత పాలనలో రైతులు తిరిగి కూలీలుగా మారుతున్న దుస్థితి ఏర్పడిందని తీవ్ర విమర్శలు చేశారు. కమిషన్ల కోసం కక్కృతి పడే ఎమ్మెల్యే సునీత కనీసం ప్రజల సమస్యలపై నోరు కూడా మెదపడం లేదని ఆయన మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దాడులు, హత్యలు, మానభంగాలు, దొంగతనాలకు తట్టుకుని పోరాడిన రాప్తాడు నియోజకవర్గం రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచిందని గర్వంగా పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో 23 కమిటీలను ఏర్పాటు చేసి, ఒక్కో కమిటీలో కనీసం ఐదుగురు సభ్యులు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. వారానికి మూడు రోజులు గ్రామాల్లో పర్యటిస్తానని, త్వరలోనే "కార్యకర్తలతో కాఫీ" కార్యక్రమాన్ని ప్రారంభిస్తానని తెలిపారు. తొలగించిన ఓట్లపై నిఘా ఉంచి, వాటిని తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చడం, కొత్త ఓట్లను చేర్చడం వంటి బాధ్యతలను పార్టీ కార్యకర్తలు తీసుకోవాలని కోరారు. స్థానిక ఎన్నికలకు సిద్ధమై, బలమైన పోరాటం చేసి విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు కన్వీనర్ బాల పోతన్న, మాజీ కన్వీనర్ లక్ష్మీ నరసింహులు, డాబా మల్లన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఆమిదాలగొంది బీసీ కాలనీలో త్రాగునీటి సమస్య తీర్చిన తెదేపా నాయకులు..



**మడకశిర మేజర్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండలం ఆమిదాలగొంది గ్రామం లోని బీసీ కాలనీ వాసులు చాలా రోజులుగా తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డికి తెలియజేశారు ఆయన వెంటనే సమస్యను మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయంపై వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించమని వారు తెలిపారు. అనంతరం బీసీ కాలనీకి కొత్త పైపులైను వేయించి మరమ్మత్తులు చేయించారు. చాలా సంవత్సరాలుగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్య కు పరిష్కారం చూపారు. త్రాగు నీటి సమస్య తీరడంతో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కి కాలనీ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు భాస్కర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయిలో టిడిపి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం-మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి

### పరిగి మండలంలో టీడీపీ అనుబంధ కమిటీలు ఎన్నిక

**పరిగి మేజర్ న్యూస్:** పరిగి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు మండల గ్రామకమిటీ కన్వీనర్లతో పాటు ముఖ్య నాయకులకు సమావేశం నిర్వహించినట్లు మండల కన్వీనర్ గోవిందరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెనుగొండ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మంజునాథ్ తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి మండల ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు బాలాజీ వెంకటేష్ సోమప్ప కాపుసెట్ల సంజీవరాయప్ప సూర్యనారాయణ పాల్గొని మండల వ్యాప్తంగా మండల అనుబంధ కమిటీలను మండల నాయకులు కార్యకర్తలు సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది.



## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుల జన్మదిన వేడుకలు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు సహకారంతో రాష్ట్ర అధ్యక్షులు బండారు గౌతమ్ కుమార్ జన్మదిన వేడుకలను స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు సోమవారం ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ ఇంచార్జి గొల్లరాజు, అధ్యక్షులు జయ చంద్ర ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, ఒకరి కొకరు స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పల్లేపల్లి గంగాధర, తమ్మేపల్లి రాజు, ఫక్రుద్దీన్, వివిధ మండలాల నాయకులు, పాల్గొన్నారు.

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ పరిధిలోని పేదలకు క్యాంపు కార్యాలయంలో రూ. 23,98,490 రూపాయల 11 విడత సి.యం.ఆర్.ఎఫ్. చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ తెలిపారు. పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## చేను చెరువాయే గుండె బరువాయే.

### పక్కరైతు దాస్టికం.. ముంపుకు గురైన పంట.

**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** మండలంలోని గత నాలుగు రోజులుగా ఇస్తారంగ వర్షాలు కురుస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో సుమారుగా మండల వ్యాప్తంగా 100 ఎకరాల్లో పత్తి, కంది పంటలు నీట మునిగాయి. దీనికి తోడు పక్క పొలం రైతులు వర్షం నీరు వెళ్ళనివ్వకుండా వేధిస్తుండడంతో చిట్టూరు గ్రామానికి చెందిన బాలాంజనమ్మ కు చెందిన రెండున్నర ఎకరా నీట మునిగింది. దీంతో సుమారుగా లక్ష రూపాయల దాకా నష్టం వాటిల్లినట్లు బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశారు. బాధితురాలు బాలాంజినమ్మ లక్ష్మన్న అనే దంపతులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కత్తుల కొండయ్య డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు .



# నేటి నుంచి అనంతలో సీపీఐ 25వ జిల్లా మహాసభలు

### నేడు మహాప్రదర్శన, బహిరంగసభ, 13న ప్రతినిధుల మహాసభ

### కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజ్యావతిరేక విధానాలు, జిల్లా సమగ్ర అభివృద్ధి పై చర్చ : సీపీఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : నేటి నుంచి రెండు రోజుల పాటు సీపీఐ అనంతపురము జిల్లా 25వ మహాసభలు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ తెలిపారు. నగరంలోని స్థానిక కెఎస్ఆర్ జూనియర్ కళాశాల వద్ద నిర్వహించునున్న బహిరంగ సభ ఏర్పాట్లను ఆయన సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు పి.నారాయణస్వామి, సి.మల్లికార్జునతో కలసి సోమవారం పరిశీలించారు. అనంతరం జాఫర్ మీడియాతో మాట్లాడారు. సీపీఐ జిల్లా మహాసభలలో రాజకీయ దిశ, భవిష్యత్ పోరాట కార్యక్రమాలను నిర్ణయించే కీలక వేదికగా ఉంటాయని తెలిపారు. 12న ఉదయం 10 గంటలకు ఆర్ట్స్ కాలేజ్ గ్రౌండ్ నుండి మహా ప్రదర్శన ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రజానాట్యమండలి కళాకారులు, డప్పు కళాకారుల బృందాలు, విభిన్న సాంస్కృతిక కళాబృందాలు, ఎరుపు జెండాల ఊరేగింపుతో వేలాది మంది కార్యకర్తలు, ప్రజలు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని వివరించారు. ఈ ప్రదర్శన కే.ఎస్.ఆర్. జూనియర్ కళాశాల వద్ద ముగిసిన అనంతరం, ఎరుపు పట్టు చేసినఎన్.వి.రమణ మైదానంలో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర పార్టీ కార్యదర్శి మాజీ



ఎమ్మెల్యే కామ్రేడ్ కే.రామకృష్ణ,జాతీయ కార్యవర్గ సభ్యులు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ డి.జగదీష్ అగ్రనేతలు హాజరై ప్రసంగించనున్నారు.13న ఉదయం నుంచి ప్రతినిధుల సమావేశం జరుగుతుంది. ఇందులో పార్టీ కార్యకలాపాల సమీక్ష, నూతన జిల్లా కమిటీ ఎన్నికలు, రాబోయే కాలానికి పోరాట ప్రణాళికలు నిర్ణయిస్తామని జాఫర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు, ప్రజానీకం, మద్దతుదారులు ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి ఎన్ శ్రీరాములు, సీపీఐ కార్యదర్శివర్గ సభ్యులు కేశవ్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పద్మావతి,బవిగడ్డ రమణ,సంతోష్ కుమార్, రాజేష్, కుళ్లాయిస్వామి, మహిళా సమాఖ్య అధ్యక్ష,కార్యదర్శులు పార్వతి ప్రసాద్ .నగర్ సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు. సుందర్‌రాజు ఎ. నారాయణ స్వామి, శ్రీనివాస్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్‌డబ్ల్యూవో దామోదర్‌రెడ్డికి పదోన్నతి

### -అన్నమయ్య జిల్లా డిఎస్‌డబ్ల్యూవోగా రాష్ట్రం కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా సాంఘిక సంక్షేమ శాఖలో అనంతపురము డివిజనల్ అధికారి (ఏఎస్‌డబ్ల్యూవో)గా విధులు నిర్వహిస్తున్న సి. దామోదర్‌రెడ్డికి అన్నమయ్య జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి (డిఎస్‌డబ్ల్యూవో)గా పదోన్నతి కల్పిస్తూ ఆ శాఖ రాష్ట్ర కార్యాలయం నుంచి సోమవారం ఉత్తర్వులు మెయిల్ ద్వారా జిల్లా కార్యాలయానికి అందాయి. 2012లో సాంఘిక సంక్షేమలో ఏఎస్‌డబ్ల్యూవోగా విధుల్లో చేరిన దామోదర్‌రెడ్డి తొలి పోస్టింగ్ కడప జిల్లాలో పనిచేశారు. ఆ తర్వాత తాడిపత్రిలోనూ, 2022 నుంచి అనంతపురము డివిజన్ ఏఎస్‌డబ్ల్యూవోతో పాటు కొన్ని నెలలుగా కళ్యాణదుర్గం, గుత్తి డివిజన్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహించారు. ప్రస్తుతం ఆయనకు డిఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి లభించింది. మరో రెండుమూడు రోజుల్లో అన్నమయ్య జిల్లా డిఎస్‌డబ్ల్యూవోగా ఆయన బాధ్యతలు స్వీకరించునున్నారు. డిఎస్‌డబ్ల్యూవోగా పదోన్నతి పొందిన దామోదర్‌రెడ్డికి జిల్లా సాంఘిక సంక్షేమ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు, జిల్లాలోని వార్డెన్లు శుభాకాంక్షలు తెలియజేశారు.



## తూముకుంట చెక్ పోస్ట్ బస్టాండ్ లో పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేయాలని గ్రీవెన్స్‌లో వినతి

**హిందూపురం మేజర్ న్యూస్:** రూరల్ మండల పరిధిలోని పారిశ్రామిక వాడ ప్రాంతమైన తూముకుంట చెక్పోస్ట్ బస్టాండ్ లో పబ్లిక్ టాయిలెట్ నిర్మించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా తూముకుంట, గొల్లాపురం ప్రాంతాల్లో ఉన్న పరిశ్రమలకు ఉపాధి కోసం నిత్యం మహిళలు, పురుషులు వస్తుంటారు.ఇదేవిధంగా వివిధ ప్రాంతాల ప్రయాణికులతో పాటు ప్రధానంగా గార్మెంట్ లో పనిచేసే మహిళలకు బస్టాండ్ లో పబ్లిక్ టాయిలెట్ లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నారని వినతి లో పేర్కొన్నారు.నిత్యం వందలాది మంది తమ గమ్య స్థలం చేరుకోవడానికి బస్టాప్ లో వేసి ఉంటారని అలాంటి తరుణంలో పబ్లిక్ టాయిలెట్ లేకపోవడంతో పురుషులతో పాటు ప్రధానంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని వినతిలో పేర్కొన్నారు. బస్టాప్ పక్కనే పబ్లిక్ టాయిలెట్ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధికారి ప్రతినిధి గంగాధరప్ప, నాయకులు ఎం నరసింహప్ప, నంజుండప్ప, నాగరాజ్, అశ్వత్థప్ప, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.




## పాఠశాలల్లో విద్యార్థి సంఘాల నిషేధాన్ని ఎత్తివేయాలి

### పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బాబావలి

**హిందూపురం మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ కూడలిలో సోమవారం పిడిఎస్యు విద్యార్థి సంఘం నాయకులు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థుల హక్కులను కాలరాసేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీల ప్రవేశాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులను తీవ్రంగా ఖండించారు. నిషేధాన్ని ఎత్తివేయాలంటూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోతే నిరసన కార్యక్రమాలను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షులు బాబావాలి, కమిటీ సభ్యులు అనుదీప్, నాజర్ ,పట్టణ నాయకులు అనిల్ ,ఆసిఫ్, అభి, ఆకాష్ ,మోమిన్ భాష, షారుక్ ఖాన్ లు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### - డిఆర్‌ఓకు జిల్లా దళిత సంఘాల విజ్ఞప్తి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని, ఫీజుల దోపిడీ అరికట్టాలని సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డిఆర్ఓ మలోలకు జిల్లా దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా చైతన్య విద్యాసంస్థల విద్యా దోపిడీ విద్యా మాఫియా, అక్షరాలపై లక్షల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చెయ్యాలన్నారు. లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు.శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు ఏర్పాటు చేసి టెక్నో సి బ్యాచ్ ఐకాన్ ఐపీఎల్ ఇలా అనేక రకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు, పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారని డిఆర్ఓకు వివరించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యాసంస్థల దోపిడీని అడ్డుకట్టు వేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలకు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణ స్వామి, ఎస్సీ ఎస్టీ ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు మద్దెలచెరువు మల్లి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు, బడిగీ రాజు,ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర పాల్గొన్నారు.



## ఆనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడికి పరామర్శ

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఆనారోగ్యం బారిన అనంతపురము ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఎంఎస్పీ అనంతపురము జిల్లా అధ్యక్షుడు బండారు కదిరప్పను ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ ఆదేశాల మేరకు జిల్లాలో ఎమ్మార్పీఎస్ బలోపేతమే లక్ష్యంగా బండారు కదిరప్ప నియోజకవర్గ, మండల కేంద్రాల్లో విస్తృతంగా పర్యటిస్తూ కమిటిలు వేస్తూ... తిరుగుతున్న క్రమంలో ఆపెండక్స్ నొప్పితో సర్వజన ఆస్పత్రిలో చేరారని తెలిపారు. కదిరప్ప త్వరగా కోలుకోని తిరిగి ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ యువసేన జిల్లా అధ్యక్షులు బాణాసి శీను, మహిళా సమాఖ్య జిల్లా నాయకులు సునీత, సత్యసాయి జిల్లా కో కన్వీనర్ నాగభూషణం, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర, ఎంఎంఎస్ నాయకురాలు శాంతికుమారి, శాంతమ్మ పాల్గొన్నారు.

## ఐదు మంది అరెస్టు

### రెండవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈనెల తొమ్మిదవ తేదీన హాస్పిటల్ లో గొడవకు పాల్పడిన వారిని ఐదు మందిని అరెస్టు చేసి రిమాండ్ కి పంపించిన 2 సిఐ శ్రీకాంత్.

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని సాయి నగర్ ఆరవ క్రాస్ లో ప్రైవేట్ క్లినిక్ ఉంది ఆ క్లినిక్ లో ఉన్న వారిపై ఈనెల 9వ తేదీన కొంతమంది దుండగులు వచ్చి షాప్ లో ఉన్న ఫర్నిచర్ ని డామేజ్ చేసి షాపుకు తాళాలు వేశారని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐదు మందిని పై కేసు నమోదు చేసి నేడు రిమాండ్ కు తరలించినట్లు రెండవ పట్టణ సీఐ శ్రీకాంత్ మీడియా సమావేశంలో తెలియజేశారు.

## కూడేరు నుండి ఆత్మకూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి....



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు నుండి ఆత్మకూరుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పి నారాయణపురం, కరుట్లపల్లి, కడదరకుంట, యాలేరు గ్రామ పెద్దలు సోమవారం రోజున అనంతపురం డిపో మేనేజర్ ను మరియు ఆర్టీసీ సూపరింటెండెంట్ రామాంజనేయులులు కలిసి వినతిపత్రం అందజేశారు.కూడేరు మండలం నుండి ఆత్మకూరు మండలంలోని విద్యార్థులు పలు గ్రామాల్లోని పాఠశాలలకు జిల్లా కేంద్రంలోని కళాశాలకు వెళ్లేందుకు నానా అవస్థలుపడుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు నడపాలని విజ్ఞప్తి చేశారు. ఉదయం, మధ్యాహ్నం సాయంత్రం మూడు ట్రిప్పులు నడపాలని కోరారు.డిపో మేనేజర్ వెంటనే స్పందించి మంగళవారం రోజున తమ సిబ్బందిని పంపి సర్వే చేసి వెంటనే బస్సు సౌకర్యాన్ని పునరుద్దరణ చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో నారాయణపురం సర్పంచ్ కుమ్మతీ హనుమంత రెడ్డి, ముత్యాల రెడ్డి, బోయ ఓబులపతి,నారాయణపురం లక్ష్మన్న,కరుట్లపల్లి రమణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులు మొగ్గు చూపాలి

### శిక్షణ కేంద్రంలో ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్




**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయంపైనే రైతులు మొగ్గు చూపినప్పుడే పంటల సాగులో ఆశాజనకమైన దిగుబడులు పొందవచ్చునని అనంతపురము ఏడిఏ అల్తాఫ్ అలీ ఖాన్, జడ్పీఎన్ఎఫ్ జిల్లా మేనేజర్ లక్ష్మా నాయక్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రైతు సేవ కేంద్రంలో పక్రృతి వ్యవసాయం సాగుపై మూడు రోజుల జరగనున్న శిక్షణ తరగతుల్లో ఏడిఏ అల్తాఫ్ ఆలీఖాన్ పాల్గొని మాట్లాడారు. ఎరువులు, పురుగు మందులు వాడకుండా భూమిని సారవంతం చేయడానికి పిఎండిఎస్ మోడల్ ఏటీఎం మోడల్ రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. పక్రృతి వ్యవసాయంతో 365 రోజులు వ్యవసాయ పంటలు పెట్టడం వల్ల వాతావరణం వేడి తగ్గుతుందని, భూములు సారవంతమవుతాయని సంవత్సరం పొడవునా పంటలు ఉండడం వల్ల చల్లదనానికి వానపాములు కూడా భూమిలో ఉండి భూమిని గుల్లపరుస్తూ సారవంతం చేస్తుందని తెలిపారు.జడ్పీఎన్ఎఫ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మానాయక్ మాట్లాడుతూ గతంలో పేడ ఎరువులు వాడడం వల్ల భూమిలో పోషకాలు సంవృద్దిగా లభించి పెరిగి వేరుశనగ చెట్టుకు 40 నుంచి 70 కాయల వరకు కాసేవని, ఇప్పుడు రసాయనిక మందులు వాడటం వల్ల భూమి కట్టబడటం వల్ల పోషక విలువలు కూడా తగ్గిపోవడం వల్ల వానపాములు చనిపోవడం వల్ల ఇప్పుడు ఒక వేరు సెనగ చెట్టుకు నాలుగు నుంచి పది కాయల వరకు మాత్రమే కాస్తున్నాయన్నారు. రవీందర్ రెడ్డి, దేవేంద్ర మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం సాగు పద్దతులు, లాభాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం ఆఫీస్ స్టాప్ గణేష్, చైతన్య ,నరేంద్ర,ఆరు మండలాల ఏఈవోలు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలి

### -రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ధర్నా



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు, పట్టాలు మంజూరు చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో అనంతపురం రూరల్ తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. దగ్గర పేదలకు ఇంటి స్థలాలు, ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న 194/ 8 సర్వే నంబర్ లో 350 మంది పేదలు గుడిసెలు వేసుకొని నాలుగు సంవత్సరాలుగా జీవిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని కోరారు. సీతారాం ఏచూరి నగర్, దామోదర సంజీవయ్య నగర్ లో పేదరికంలో ఉన్న ప్రజలు గుడిసెలు వేసుకొని జీవిస్తున్న అధికారులు వారిని కనీసమైన మౌలిక సౌకర్యాలు కూడా కల్పించడం లేదని తెలిపారు. భూ మాపియా రోజు ఆ కాలనీలో నివసిస్తున్న ప్రజల దగ్గరికి పోయి మీరు ఇక్కడి నుంచి ఖాళీ చేసి వెళ్లిపోవాలని లేకపోతే బలవంతంగా గుడిసెలను తొలగిస్తామని భయ భ్రాంతుల గురి చేస్తున్నారని విమర్శించారు. రోజు కూలి పని చేసుకునే పేదలకు ఎప్పుడు ఏమి జరుగుతుందో అని భయభ్రాంతులకు గురి అవుతూ పనులకు పోకుండా వస్తువులు ఉంటున్నారని, ప్రభుత్వ అధికారులు వారికి ఇంటి పట్టాలి ఇచ్చి భరోసా కల్పించాలని కోరారు. అనంతరం తహశీల్దార్ మోహన్ కుమర్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ ప్రకాష్, మసూద్ ,వలీ,రాజు గపూర్ సీతారాం ఏచూరి కాలనీవాసులు నాయకులు శంకర్ ,మనీ ,ఇస్రాయిల్, హాజీవలి,ప్రసాద్, సిద్దు, పెద్దన్న,పద్మావతి, విశ్వనాథ్, నాగేంద్రమ్మ దామోదర సంజీవయ్య కాలనీ నాయకులు వెంకటేష్ గౌడ్, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాపురం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి 10 వేల విరాళాన్ని అందజేసిన అనంతపురం వాస్తవ్యులు



**కూడేరు మేజర్ న్యూస్: :** కూడేరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి మైక్ సెట్ కోసం సోమవారం రోజున శ్రీ లక్ష్మీనరసింహ ఆలయ కమిటీ వారికి అనంతపురం వాస్తవ్యులు మాదాలపు మిత్రవింద భర్త క్రీ శే. గోపాల్ శెట్టి మరియు వారి కుమారులు శివ ప్రసాద్, అల్లుడు యోగాంజనేయులు, 10 వేల రూపాయలు విరలాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం. చిత్తరంజన్, పణిభూషణ్ హాజరయ్యారు.

## భారీ వర్షానికి కూలిన ఇంటిపై కప్పు.



**మడకశిర, మేజర్ న్యూస్:** భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలిన ఘటన స్థానిక పట్టణంలోని ఎస్సీ కాలనీలో చోటుచేసుకుంది. ఇంటి యజమానురాలు సిద్ధమ్మ తెలిపిన వివరాల మేరకు ఆదివారం రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రాత్రి సమయంలో ఓ ఇంటి పైకప్పు కూలిపోయిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింధన్నారు.నిన్నటి రోజు తనకు చెందిన పాడి ఆవు సైతం మృతి చెందడంతో ఒకరోజు తేడాలో సిద్ధమ్మకు కలిగిన కష్టం పగవాడికి కూడా రాకూడదని స్థానికులు అన్నారు.ప్రభుత్వం స్పందించి తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితురాలు సిద్ధమ్మ కన్నీరు మున్నీరుగా విలపించింది.

## భారతీయ జనతా పార్టీని బలోపేతం చేద్దాం.

### కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ చంద్రశేఖర్.



**మడకశిర, మేజర్ న్యూస్:** నియోజకవర్గం లోని అన్ని గ్రామాలలో బిజెపి పార్టీని బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని నాయకులకు కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్ సూచించారు. స్థానిక పట్టణంలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బిజెపి కిసాన్ మోర్చా మడకశిర అసెంబ్లీ ఇన్చార్జ్ డాక్టర్ కె ఆర్ వి గుప్తా సారధ్యంలో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గంలో బిజెపిపార్టీ బలోపేతంపై వారు నాయకులకు, కార్యకర్తలకు సూచనలు సలహాలను అందజేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇంచార్జ్ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు కేఎన్ పురుషోత్తం, గుడిబండ నాయకులు జిబి సుధాకర్ కార్యకర్తల సలహాల మేరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో పార్టీని విస్తరింప చేయడానికి ఒక కమిటీని నియమించుకొని ఆ కమిటీ ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలో పర్యటిస్తూ ప్రజల సమస్యలపై విన్నతుల స్వీకరించి, వాటి పరిష్కారానికి ప్రభుత్వ అధికారులతో చర్చించి సమస్యల పరిష్కరించే విధంగా కృషి చేస్తూ పార్టీని గ్రామస్థాయిలోకి తీసుకువెళ్లి అభివృద్ధి పథంలో నడిపించే దానికి త్వరలో కార్యచరణను రూపొందించుకొని పర్యటనలు చేయాలని ఈ సమావేశంలో తీర్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలోగుడిబండ మండల అధ్యక్షులు పలారం ఉమేష్.అగలి అధ్యక్షురాలు విక్టోరియా రాణి. స్టేట్ కౌన్సిల్ మెంబర్ సుబ్బారాయుడు. కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు డొడ్డరంగేగౌడ్.యువమోర్చా నాయకులు రవీంద్ర.అశోక్. గుడిబండ నాయకులు రంగప్ప. బైరెపల్లి నరాసేగౌడ్.తిమ్మప్ప. బొజేగౌడ్.రాము శ్రీనివాస్. మడకశిర మఠం లక్ష్మీనారాయణ. నరసిమ్హప్ప విరుపాక్షి.లెంకప్ప. నరాయనప్ప.పట్టణ నాయకులు ధర్మవరం సూరి. అరవింద్.అనంత. రామఅంజి. ఈశ్వర్. హరిప్రసాద్. స్టూడియోబాబూ. నగరాజ్ రెడ్డి. కార్యక్రమంలో తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# షాట్ సర్క్యూట్ తో బేకరీ దగ్ధం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో నార్పల క్రాస్ వద్ద బీబీ అయ్యంగారి బేకరీ విద్యుత్ షార్ట్ సర్క్యూట్ పూర్తి గా ఖాళీ దగ్ధమైంది. సోమవారంతెల్లవారుజామున 4 గంటలకు సమయంలో బేకరీలో ఆకస్మికంగా చెలరేగిన మంటలు చెలరేగాయి. దాదాపు 25 లక్షలు వరకు ఆస్థి నష్టం ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసిన అగ్నిమాపక సిబ్బంది.షార్ట్ సర్క్యూట్ దగ్ధమైనట్లు షాపు నిర్వాహకుడు ఆవేదన వ్యక్తం చేశాడు.



## రూ. 41లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి

# చెక్కుల పంపిణీ

### బాధితులకు అండగా తెదేపా ప్రభుత్వం

### తెదేపా మండల ఇన్చార్జి ధర్మవరపు మురళి

**రాప్తాడు మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాలకు అండగా భరోసా ఇచ్చేందుకు తెదేపా ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషి చేస్తోందని తెదేపా మండల ఇన్చార్జ్ ధర్మవరం మురళి అన్నారు .రాప్తాడు మండలంలోని ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మండలంలోని బాధిత కుటుంబాలకు రు. 41 లక్షలను సోమవారం పంపిణీ చేశారు . ఈ సందర్భంగా తెదేపా నాయకులు ధర్మారపు మురళి మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం పార్టీలకు అతీతంగా మండలంలో అప్లై చేసుకున్న అందరికీ లబ్ధి చేకూర్చేందుకు కృషి చేస్తుందని ప్రమాదాల బారిన పడిన బాధితులకు వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేసు కుంటున్నామని అన్నారు . మండలంలోని గొందిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన పునీత్ జైస్వాల్ 45,000రూపాయల ,



పర్సన్నాయిపల్లి గ్రామానికి చెందిన బుడగఅఖిలకి 1,29,345 రూపాయలు,గొల్లపల్లి గ్రామానికి చెందిన గంగలకుంట సుధాకర్ రెడ్డి కి 43,092 రూపాయలు గొందిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సి వెంకట్రాంరెడ్డి 42,800 రూపాయలు , ఎం చెర్లోపల్లి గ్రామానికి చెందిన బట్ట చిన్న నారాయణ కి 1,49,722 రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ధర్మవరపు మురళికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపుకొండప్ప , ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు ,సర్పంచులు సీనయ్య ,ఎంపీటీసీ జాఫర్ , తెదేపా నాయకులు బొగ్గు కేశవ ,ప్రవీణ్ ,భోగినేపల్లి రాము ,తదితర తెదేపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో ప్రతిభ చాటిన ఎల్ఆర్జి పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు అభినందన



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నుండి కర్ణాటక రాష్ట్రం గౌరీబిదనూర్ లో జరిగిన 7 వ జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ 2025 జపాన్ కరాటే షోటోకాన్ అకాడమీ, వారు నిర్వహించిన పోటీలలో శ్రీ సత్యసాయి జిల్లా కిరికెర లో గల ఎల్ ఆర్ జి పబ్లిక్ స్కూల్ పాఠశాల విద్యార్థులు ఈ పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి గర్వించదగ్గ ఫలితాలను సాధించారు. వారిని పాఠశాల ప్రిన్సిపాల్ భారతి అభినందించారు,29 చిన్నారులు పోటీలలో పాల్గొని కటా ఈవెంట్ లో మొదటి స్థానంలో 5, రెండవ స్థానంలో 6, మూడవ స్థానంలో 8 పతకాలు సాధించారు, కుమితే ఈవెంట్ లో మొదటి స్థానంలో 5, రెండవ స్థానంలో 6, మూడవ స్థానంలో 5 పతకాలు సాధించారు, విద్యార్థిని విద్యార్థులను ప్రిన్సిపాల్ భారతి, పాఠశాల యాజమాన్యం, కరాటే మాస్టర్ ఎస్ రియాజ్ భాష, పాఠశాల సిబ్బంది అభినందించారు.

## హరేసముద్రం పంచాయతీ కేంద్రంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం.

### సర్పంచ్ కరియన్న.



**మడకశిర మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని హరే సముద్రం పంచాయతీ కేంద్రంలో సోమవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని స్థానిక వైఎస్ఆర్సిపి సర్పంచ్ కరియన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈర లక్కప్ప,'మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కుంచిటి విభాగం అధ్యక్షులు రంగయ్య గౌడ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రవి శేఖర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి, మహిళా విభాగం సభ్యురాలు భారతి రెడ్డి మండల కన్వీనర్ రామ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన నాయకులకు స్థానిక సర్పంచ్ కరియన్న శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా ప్రజలకు చెప్పిన విధంగా సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయలేదన్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచినప్పటికీ రాష్ట్ర అభివృద్ధి ప్రజల సంక్షేమంపై దృష్టి పెట్టకుండా కేవలం వైఎస్సార్సీపీ నాయకులపై అక్రమ కేసులు బనాయించి వారిని ఇబ్బందులకు గురిచేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు కురుబ శేషాద్రి, మల్లికార్జున, హనుమంతు, నటరాజు, ఈశ్వర్ లక్ష్మీనారాయణ, నాగరాజ్, దేవరాజ్, బాలకృష్ణారెడ్డి, నరేష్ రెడ్డి,సుధాకర్ నరసింహమూర్తి, నారాయణప్ప, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తాం

### - మండల కన్వీనర్ పంపు కొండప్ప

**రాప్తాడు మేజర్ న్యూస్:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా అందిస్తామని తెదేపా మండల కన్వీనర్ పంపు కొండప్ప అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రగుంట, వరిమడుగు గ్రామాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాలతో మండల తెదేపా నాయకులు అధికారులను సమన్వయం చేసుకొని మీ సమస్య మా బాధ్యత అనే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ముందుగా గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో నాయకులకు అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, రెవెన్యూ సమస్యలు విద్యుత్ సమస్యలు ,ఇంటి పట్టాలు,పెన్షన్లు తదితర సమస్యలను అర్జున రూపంలో అందిస్తే అధికారులతో సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తుల నుండి అర్జీలను స్వీకరించి సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్టా , రమణ, గుజ్జల నారాయణస్వామి, క్లస్టర్లు నారాయణస్వామి , రాము తదితర తెదేపా నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి బిజేపి కరపత్రాలను పంపిణీ చేసిన బొమ్మన ఓబిరెడ్డి



**శింగనమల,మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని సీ.బండమీదపల్లి గ్రామంలో బిజెపి ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఇంటింటికి కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేసినట్లు బిజెపి మండల అధ్యక్షులు బొమ్మన ఓబిరెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గత 11 సంవత్సరాలుగా జరిగిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలియజేస్తున్నట్లు తెలిపారు.దేశ వ్యాప్తంగా రేషన్ కార్డు దారులందరికి ఉచిత బియ్యం అందిస్తున్నారని తెలియజేశారు.ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నట్లు తెలియజేశారు.మోడీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా చర్యలు చేపట్టారని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానవతి వెంకటయ్య ,మల్లెల శ్రీనివాసులు,గుజ్జల యువరాజ్,ఓబులేష్ యాదవ్,మదిరేపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.